తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
14 ఏప్రిల్ 2025
సంపుటి : 287
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## వనజీవికి కన్నీటి వీడ్కోలు

- కడసారి చూసేందుకు భారీగా తరలివచ్చిన అభిమానులు
- నివాళులర్పించిన మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి
- పార్థివదేహానికి అంజలి ఘటించిన ఖమ్మం డీఎఫ్‌వో సిద్దార్థ్ విక్రమ్‌సింగ్
- అధికారుల పర్యవేక్షణ.. కానరాని అధికార లాంఛనాలు

**ఖమ్మం, ఏప్రిల్13 తరంగాలు**
హరిత ప్రేమికుడు, పద్మశ్రీ వనజీవి(దరిపల్లి) రామయ్యకు ప్రకృతి ప్రేమికులు, గ్రామస్థులు, అధికారులు కన్నీటి వీడ్కోలు పలికారు. ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రామయ్య.. శనివారం తెల్లవారుజామున ఆయన స్వగృహంలో గుండెపోటుతో కన్నుమూసిన విషయం తెలిసిందే. ఆదివారం ఆయన స్వగ్రామంలో కుటుంబ సభ్యులు, బంధువులు రామయ్య అంత్యక్రియలు పూర్తిచేశారు. రామయ్య ఆఖరి మజిలీ పూర్తయ్యేవరకు ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చేశారు. అంత్యక్రియల సందర్భంగా పాడె మోశారు. వనజీవి అంత్యక్రియలు ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో -మిగతా 2 లో

## సామాన్యులకు అర్థమయ్యేలా
# భూభారతి

**వందేళ్ల భూభారతి కనీసం శతాబ్ద కాలం ఉండేలా ప్లాన్**

- నేడు పోర్టల్ ఆవిష్కరించనున్న సీఎం రేవంత్
- విశ్వసనీయ సంస్థకు నిర్వహణ బాధ్యతలు
- రివ్యూలో అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం







**హైదరాబాద్ ఏప్రిల్13 తరంగాలు**
భూభారతి తాత్కాలికంగా కాదని కనీసం 100 సంవత్సరాల పాటు ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. భూభారతి అములు పై ఆదివారం జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగ సీఎం మాట్లాడుతూ .. భూభారతి పోర్టల్ ను నేడు ప్రజలకు అంకితం చేయబోతున్నట్లు తెలిపారు -మిగతా 2 లో



## ఉక్రెయిన్‌పై విరుచుకుపడ్డ రష్యా

- సుమీ నగరంపై బాలిస్టిక్ క్షిపణి దాడులు
- 34 మంది దుర్మరణం 117 మందికి గాయాలు

**కీవ్, ఏప్రిల్ 13 తరంగాలు**
ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపాలంటూ అమెరికా తీసుకొస్తున్న ఒత్తిడి రష్యాపై ఏమాత్రమూ పనిచేయటం లేదు. ఉక్రెయిన్ నగరాలే లక్ష్యంగా భీకరమైన క్షిపణి దాడులతో రష్యా విరుచుకుపడుతున్నది. తాజాగా ఉక్రెయిన్ ఈశాన్య ప్రాంతంలోని సుమీ నగరంపై రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. రష్యా జరిపిన అత్యంత భయానక క్షిపణి దాడిలో 34 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని, మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నారని, మరో 117మంది గాయపడ్డారని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆదివారం -మిగతా 2 లో



## భారత్ అమ్ముల పొదిలోకి లేజర్ వెపన్

- భారత అమ్ములపొదిలోకి చేరిన అత్యాధునిక అస్త్రం
- లేజర్ ఆయుధాన్ని అభివృద్ధి చేసిన డీఆర్‌డీవో
- 5 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించే సామర్థ్యం
- ఈ సాంకేతికత కలిగిన అగ్రదేశాల సరసన భారత్

**న్యూఢిల్లీ ఏప్రిల్13 తరంగాలు**
భారత అమ్ముల పొదిలోకి మరో అత్యాధునిక ఆయుధం చేరింది. విమానాలు, క్షిపణులు, డ్రోన్లను లేజర్ కిరణాల ద్వారా కూల్చివేసే 30 కిలోవాట్ల లేజర్ ఆధారిత ఆయుధ వ్యవస్థను భారత్ విజయవంతంగా ప్రదర్శించింది. కర్నూలులో దీనిని పరీక్షించినట్టు డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో) తెలిపింది. లక్షిత యూఏవీ, డ్రోన్లను లేజర్ డైరెక్టెడ్ వెపన్ (డీఈడబ్ల్యూ) ఎంకే- 2(ఏ)విజయవంతంగా ఛేదించిందని, నిఘా సెన్సార్లను డిజేబుల్ చేసిందని -మిగతా 2 లో



## రేవంత్‌ను నమ్మి తెలంగాణ ఆగం

- తెలంగాణపై కేసీఆర్‌కు ఉండే ప్రేమ ఢిల్లీ పార్టీలకు లేదు
- ఇక ఎన్నిక ఏదైనా ఆ పార్టీలకు కర్రుకాల్చి వాత పెట్టాలె
- మల్కాజిగిరిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఎండను సైతం లెక్క చేయకుండా తరలివచ్చిన శ్రేణులు
- కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన పలువురు నేతలు

**హైదరాబాద్, ఏప్రిల్13 ఏప్రిల్13 తరంగాలు**
రేవంత్‌రెడ్డిలాంటి మోసపూరిత వ్యక్తిని నమ్మి తెలంగాణ రాష్ట్రం ఆగమైందని, రేవంత్‌లాంటి వారిని నమ్మితే ప్రజలకు గోల్డ్ కాదు కదా.. రోల్డ్ గోల్డ్ కూడా రాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రేవంత్ చెప్పిన -మిగతా 2 లో


## ఈ నెల 19న 'వక్ఫ్'కు వ్యతిరేకంగా
# నిరసనలు చేస్తాం

- ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ



**హైదరాబాద్ ఏప్రిల్13 తరంగాలు**
తెలంగాణలోని హైదరాబాద్ లో కూడా ఈ నెల 19న వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నిరసనలు చేస్తామని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. ఆలిండియా ముస్లిం -మిగతా 2 లో

## బాణాసంచా పేలుడు ప్రమాదంపై మోడీ దిగ్భ్రాంతి..



**ఏప్రిల్13 తరంగాలు -హైదరాబాద్**
ఏపీలోని అనకాపల్లి బాణాసంచా పేలుడు ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలంలోని కైలాసపట్నంలో ఓ బాణాసంచా తయారీ కేంద్రంలో ఆదివారం భారీ పేలుడు జరిగిన విషయం -మిగతా 2 లో

## అంబేదర్ ఆకాంక్షల మేరకు
# బీఆర్ఎస్ పాలన



- దళితబంధు సహా పలు పథకాల అమలు
- వాటిని నేటి ప్రభుత్వమూ కొనసాగించాలి
- బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్

**హైదరాబాద్, ఏప్రిల్13 తరంగాలు**
డాక్టర్ బీఆర్ అంబేదర్ ఆకాంక్షలకు అనుగుణంగా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగించిందని, దళితబంధు సహా అనే పథకాలను అమలు చేసి చూపిందని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తెలిపారు. ఆ పథకాలను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కొనసాగించాలని, అప్పుడే అంబేద్కర్‌కు నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని సూచించారు. అంబేదర్ జయంతిని పురస్కరించుకుని ఆ మహనీయుడికి కేసీఆర్ నివాళి అర్పించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. -మిగతా 2 లో

## నేటి నుంచి అమల్లోకి ఎస్సీ వర్గీకరణ చట్టం

- క్యాబినెట్ సబ్ కమిటీ తుది సమావేశంలో నిర్ణయం
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 13 ఏప్రిల్13 తరంగాలు**
అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం నుంచి ఎస్సీ వర్గీకరణ చట్టా న్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని, అందుకు సంబంధించిన జీవో ను జారీ చేయనున్నట్టు క్యాబినెట్ సబ్‌కమిటీ చైర్మన్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అంశానికి సంబంధించిన క్యాబినెట్ సబ్-కమిటీ తుది సమావేశాన్ని సచివాలయంలో ఆదివారం మధ్యాహ్నం నిర్వహించారు. చైర్మన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో కొనసాగిన సమావేశంలో ఉప కమిటీ వైస్ చైర్మన్, మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రులు సీతక, పొన్నం ప్రభాకర్, కమిషన్‌కు నాయకత్వం వహించిన రిటైర్డ్ న్యాయమూర్తి షమీమ్ అక్తర్, ఎస్సీ -మిగతా 2 లో

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# బాణాసంచా పేలుడు ప్రమాదంపై మోడీ దిగ్భ్రాంతి..

(మొదటి తరువాయి)

తెలిసిందే. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 8 మంది మృతి చెందగా.. మరో ఏడుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాద ఘటనలోనే ఐదుగురు చనిపోగా.. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ముగ్గురు మృతి చెందారు. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు విశాఖ కేజీహెచ్ వైద్యులు తెలిపారు. కాగా ఈ భారీ అగ్నిప్రమాదంపై ప్రధాని మోడీ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

అదేవిధంగా మృతుల కుటుంబాలకు పీఎం సహాయనిధి నుంచి రూ.2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు రూ.50 వేలు అందివ్వనున్నట్టు వెల్లడించారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం కూడా మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించామని హెూంమంత్రి అనిత తెలియజేశారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రమాదంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధితులను, వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# అంబేదర్ ఆకాంక్షల మేరకు బీఆర్ఎస్ పాలన

(మొదటి తరువాయి)



అంబేదర్ ఆశయాలను తెలంగాణ తొలి ప్రభుత్వం అమలుచేసిన పథకాలు.. పదేండ్ల కాలంలోనే సత్ఫలితాలనిచ్చాయని తెలిపారు. పరిపాలనలో అంబేదర్ స్ఫూర్తిని కొనసాగించేందుకు తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి ఆయన పేరు పెట్టుకున్నామని గుర్తుచేశారు. అంటరానితనం, సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాలకు సమాన వాటాకోసం, సామాజిక న్యాయం కోసం తన జీవితకాలం పోరాడిన దార్శనీకుడని కొనియాడారు. ముందుచూపుతో రాజ్యాంగంలో అంబేదర్ పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందని కేసీఆర్ పునరుద్ఘాటించారు. భారతజాతి గౌరవాన్ని ఆకాశమంత ఎత్తున నిలిపిన ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పించేందుకు, ప్రపంచంలో మరెకడాలేని విధంగా 125 అడుగుల అత్యంత ఎత్తయిన అంబేదర్ విగ్రహ రూపాన్ని రాష్ట్రంలో నిలుపుకున్నామని కేసీఆర్ గుర్తుచేశారు.

# ఉక్రెయిన్‌పై విరుచుకుపడ్డ రష్యా

(మొదటి తరువాయి)

ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఒక సాధారణ నగరంపై రష్యా భయానకమైన క్షిపణిని ప్రయోగించింది. నివాస భవనాలు, విద్యా సంస్థలు, వీధుల్లోని కార్లు, నగరంలోని సాధారణ జీవితం అంతటినీ క్షిపణి దాడి దెబ్బతీసింది' అని జెలెన్‌స్కీ చెప్పారు. రష్యా చర్యను ఖండిస్తూ అమెరికా, యూరప్ గట్టిగా స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. రెండు రోజుల క్రితం రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను కలుసుకున్న అమెరికా రాయబారి స్టీవ్ విన్కాఫ్ కీలక అంశాలపై చర్చలు జరిపారు. అయినప్పటికీ ఉక్రెయిన్‌పై రష్యా భీకరమైన మిస్సైల్‌తో దాడికి దిగటం గమనార్హం. రష్యాపై ఒత్తిడి తీసుకురాకుండా, శాంతి ఏర్పడదని జెలెన్‌స్కీ అన్నారు.

**భారతీయ ఫార్మా గిడ్డంగిపై రష్యా దాడి!**

ఉక్రెయిన్‌లోని కుసుంలో భారతీయ ఫార్మా కంపెనీకి చెందిన గిడ్డంగిపై రష్యా క్షిపణి దాడి చేసినట్టు ఉక్రెయిన్ శనివారం ఆరోపించింది. తమ దేశంలోని భారతీయ వ్యాపారాలపై రష్యా ఉద్దేశపూర్వకంగా దాడులు చేస్తున్నట్టు భారత్‌లోని ఉక్రెయిన్ ఎంబసీ ఎక్స్ వేదికగా ఆరోపించింది. భారత్‌తో ప్రత్యేక స్నేహం అని ఒక పక్క చెబుతూ మరోపక్క భారత వ్యాపారాలపై రష్యా ఉద్దేశపూర్వకంగా దాడులు చేస్తోందని ఎంబసీ పేర్కొంది.

# రేవంత్‌ను నమ్మి తెలంగాణ ఆగం

(మొదటి తరువాయి)

అవాస్తవ వాగ్దానాలు, కాంగ్రెస్ ఇచ్చిన అసంబద్ధ హామీలతో ప్రజల జీవితాలు సంక్షోభంలో పడ్డాయని వాపోయారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని మల్కాజిగిరిలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సభలో కేటీఆర్ మాట్లాడారు. రెండు ఢిల్లీ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ వైఖరి ఒక్కటేనని, ఆ పార్టీలకు కావాల్సింది ఢిల్లీకి మూటలు పంపేవాళ్లే తప్ప తెలంగాణ ప్రజలు కాదని విమర్శించారు. మన ప్రజలకు నష్టం కలిగినా సరే.. ఢిల్లీకి మూటలు పంపి సీట్లు కాపాడుకునేటోళ్లే ఆ రెండు పార్టీలకు కావాలె' అని ఎద్దేవాచేశారు. 'ఎన్నికల ముందు ప్రజలకు కాంగ్రెస్ నాయకులు ఆశ చూపింద్రు. కల్యాణలక్ష్మి కింద కేసీఆర్ రూ.లక్ష ఇస్తే దానికి తులం బంగారం కలిపి ఇస్తామని చెప్పింద్రు. మేం రూ.10 వేల రైతుబంధు ఇస్తే వారు 15 వేలు ఇస్తమన్నరు. రెండు వేల పింఛన్‌ను నాలుగు వేలు చేస్తమన్నరు. ఇట్ల వాళు చెప్పిన మయామాటలు నమ్మి ఇవాళ రాష్ట్రం మొత్తం బాధ పడుతున్న పరిస్థితి ఉన్నది' అంటూ దుయ్యబట్టారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి తప్ప ఎవరూ సంతోషంగా లేరని, చివరికి ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా బాధపడుతున్నారని చెప్పారు.



ఒక్కసారి మోసపోతే అది మోసగాడి తప్పు.. కానీ పదేపదే మోసపోతే అది ప్రజల తప్పు.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 16 నెలలవుతున్నా హైదరాబాద్‌లో ఒక్క అభివృద్ధి పనిని కూడా మొదలు పెట్టలేదు. తెలంగాణపై కేసీఆర్‌కు ఉన్న ప్రేమ ఢిల్లీ పార్టీలకు ఉంటదా? ఎట్లుండె తెలంగాణ ఎట్లయిందో ఒక్కసారి ఆలోచించాలె. జీహెచ్ఎంసీ ఎన్నికలే కాదు.. ఎమ్మెల్యే, ఎంపీ.. రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా తెలంగాణకు శ్రీరామ రక్షలాంటి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచేందుకు ఏకోన్ముకంగా కదలాలె' అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్, బీజేపీలకు కర్రుకాల్చి వాత పెట్టాలని సూచించారు.

# సామాన్యులకు అర్థమయ్యేలా భూభారతి

(మొదటి తరువాయి)

. సామాన్య రైతులకు సైతం అర్థమయ్యేలా భూభారతి వెబ్సైట్ రూపొందించాలని అధికారులకు సూచించారు. వెబ్సైట్ సైతం అత్యాధునికంగా ఉండాలని తెలిపారు. భద్రత పరమైన సమస్యలు రాకుండా పకడ్బందీగా ఉండాలని సూచించారు భూభారతి నిర్వహణ విశ్వాసనీయ సంస్థకు అప్పగించాలని ఆదేశించారు.

**మొదట 3 మండలాల్లో**

ప్రజలకు సౌకర్యంగా ఉండేలా భూభారతి పోర్టల్ ను రూపకల్పన చేసినట్లు ఇప్పటికే సీఎం తెలిపారు. పోర్టల్ పై ప్రతి మండలంలోనూ అవగాహన సదస్సు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ధరణి పోర్టల్ స్థానంలో తీసుకురానున్న భూభారతిని ఈనెల 14 నుంచి అమలు చేయనున్న నేపథ్యంలో ఉన్నతాధికారులకు సీఎం కీలక సూచనలు చేశారు. పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో ఎంపిక చేసిన 3 మండలాల్లో తొలుత రాష్ట్ర ప్రభుత్వం ఈ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకోరానుంది . ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించనున్నట్లు సీఎం తెలిపారు . కాగా ఈ సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీసీఎల్ఏ 3 ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్, సీఎం ఓఎస్డీ, రెవిన్యూ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్ పాల్గొన్నారు

# నేటి నుంచి అమల్లోకి ఎస్సీ వర్గీకరణ చట్టం

(మొదటి తరువాయి)

సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, లా సెక్రటరీ తిరుపతి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. కమిషన్ సిఫారసుల అమలు మార్గదర్శకాలను కమిటీ సమీక్షించింది. అనంతరం సబ్‌కమిటీ చైర్మన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. చట్టం విధి విధానాలను వివరించే ప్రభుత్వ ఉత్తర్వు (జీవో)ను అంబేదర్ జయంతిని పురస్కరించకుని సోమవారం జారీ చేస్తామని, మొదటి ప్రతిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందజేస్తామని వెల్లడించారు. ఎస్సీ ఉప-వర్గీకరణను అమలుచేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని చెప్పారు. ప్రస్తుతం ఉన్న ఏ ప్రయోజనాలనూ నీరుగార్చబోమని, అన్నీ ఎస్సీ వర్గాల హకులను కాపాడుతూ న్యాయాన్ని పెంపొందించడానికి వర్గీకరణ రూపొందించామని వెల్లడించారు.

# వనజీవికి కన్నీటి వీడ్కోలు

(మొదటి తరువాయి)

జరిగినప్పటికీ అధికారిక లాంఛనాలతో మాత్రం జరగలేదు.

**రెడ్డిపల్లిలో అంతిమయాత్ర ప్రారంభం..**

అంత్యక్రియల్లో భాగంగా ఆదివారం ఉదయం 11 గంటలకు రెడ్డిపల్లిలోని రామయ్య ఇంటి నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర.. మధ్యాహ్నం ఒంటి గంటకు ముగిసింది. డీఎఫ్‌వో సిద్ధార్థ్ విక్రమ్‌సింగ్ చివరిసారిగా రామయ్య పార్థివదేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి అంజలి ఘటించారు. అటవీశాఖ సిబ్బంది పరేడ్ అనంతరం అంతక్రియలు ముగిశాయి. రామయ్య అంత్యక్రియలు పూర్తయిన అనంతరం అక్కడి వైకుంఠధామంలో ఆయన అభిమానులు మొక్కలు నాటారు. ఆర్డీఓ నర్సింహారావు, అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు, ప్రముఖ సామాజిక వేత్తలు పాల్గొన్నారు.

**సొమ్మసిల్లి పడిపోయిన జానకమ్మ..**

మరికాసేపట్లో వనజీవి అంతిమయాత్ర ప్రారంభం కాబోతున్న సమయంలో ఆయన సతీమణి జానకమ్మ ఒక్కసారిగా సొమ్మసిల్లి పడిపోయారు. దీంతో అక్కడే ఉన్న బంధువులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అక్కడే ఉన్న జిల్లా దవాఖానల సమన్వయకర్త డాక్టర్ రాజశేఖర్ జానకమ్మకు ప్రాథమిక వైద్యం అందించారు.

**మంత్రి పొంగులేటి నివాళి**

పద్మశ్రీ రామయ్య పార్థివదేహానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి, నీటిపారుదల, అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు తదితరులు రెడ్డిపల్లిలో అంజలి ఘటించారు.

# తెగిన తలను అతికించారు!

## మహిళ పుర్రెను వెన్నెముకతో కలిపిన అమెరికా వైద్యులు




**వాషింగ్టన్ ఏప్రిల్13 తరంగాలు**

ప్రమాదవశాత్తు చేతి వేళ్లు లేదా కాలి వేళ్లు తెగిపడితే.. వాటిని తిరిగి శరీరానికి జత చేయటం (సర్జరీ ద్వారా) చాలా అరుదు. వైద్య పరంగా చాలా కష్టసాధ్యమైంది. అలాంటిది అమెరికన్ వైద్యులు, తెగిపోయిన ఓ మహిళ తలను.. తిరిగి అతికించారు! 37 శస్త్ర చికిత్సలు నిర్వహించి సదరు మహిళ పుర్రెను వెన్నెముకతో కలపటంలో అమెరికా వైద్యులు సక్సెస్ అయ్యారు. 'ద సన్' వార్తా కథనం ప్రకారం, ఇల్లినాయిస్‌కు చెందిన మేగాన్ కింగ్ తన 16వ ఏట (2005) ఓ ఫుట్‌బాల్ గేమ్‌లో తీవ్రంగా గాయపడిందిఒక్క ఏడాదిలో వైద్యులు ఆమెకు 30కిపైగా సర్జరీలు చేశారు. ఈ క్రమంలో 2016లో ఆమె తలభాగానికి వైద్యులు ఓ సర్జరీ చేశారు. పుర్రెను తలలో చేర్చేందుకు 'హ్యాలో బ్రేస్' అనే పరికరాన్ని స్క్రూలతో బిగించారు. ఆ తర్వాత ఈ స్క్రూను తొలగిస్తుండగా.. ఆమె పుర్రె మళ్లీ వెన్నెముక నుండి దాదాపు వేరుపడింది. దీనిని సాధారణంగా అంతర్గత శిరచ్ఛేధంగా పేర్కొంటారు. ఆమె పుర్రెను న్యూరో సర్జన్ చేతితో పట్టుకున్న సందర్భాలూ ఉన్నాయి. తిరిగి ఆమె పుర్రెను వెన్నెముకకు అమర్చడానికి అత్యవసర శస్త్ర చికిత్స చేయాల్సి వచ్చింది. మొత్తం 37 సర్జరీల తర్వాత 'స్పైనల్ ఫ్యుజన్' అనే ప్రక్రియ ద్వారా మేగాన్ పుర్రెను ఆమె వెన్నెముకకు శాశ్వతంగా అమర్చారు.

# భారత్ అమ్ములపొదిలోకి లేజర్ వెపన్

(మొదటి తరువాయి)



వివరించింది. ఇది ఐదు కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను విజయవంతంగా నేలకూలుస్తుంది. రక్షణ రంగంలో ముఖ్యమైన మైలురాయిగా దీనిని అధికారులు పేర్కొన్నారు. ఈ ఆయుధంతో అగ్రదేశాల సరసన భారత్ చేరింది. ఇప్పటివరకు ఈ తరహా అత్యాధునిక ఆయుధాల సామర్థ్యం అమెరికా, చైనా, రష్యా, ఇజ్రాయెల్‌కు మాత్రమే ఉన్నది. కమ్యూనికేషన్ జామింగ్, శాటిలైట్ సిగ్నల్స్ నిలిపివేత సహా పలు ఎలక్ట్రానిక్ యుద్ధ సామర్థ్యాలు దీనిలో ఉన్నాయని డీఆర్‌డీఓ చైర్మన్ కామత్ తెలిపారు. రోడ్డు, రైలు, గగనం, సముద్రం ఇలా ఎక్కడి నుంచైనా దీనిని ప్రయోగించవచ్చునని చెప్పారు. ఇది పూర్తిగా దేశీయ పరిజ్ఞానంతో తయారైందని వెల్లడించారు. 20 కి.మీ దూరంలోని లక్ష్యాలను ఛేదించే అత్యంత శక్తివంతమైన సూర్యా లేజర్ ఆయుధాన్ని ప్రస్తుతం డీఆర్‌డీవో అభివృద్ధి చేస్తున్నదని తెలిపారు.


## ఈ నెల 19న 'వక్ఫ్'కు వ్యతిరేకంగా

# నిరసనలు చేస్తాం

(మొదటి తరువాయి)

పర్సనల్ లా బోర్డు ప్రతినిధులు .. హైదరాబాద్‌లో జరిగే నిరసనలో పాల్గొంటారని, వక్ఫ్ ఆస్తులను నాశనం చేయడానికే బిల్లు తెచ్చారని ఈ సందర్భంగా ఆయన మండిపడ్డారు. అలాగే వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరుడిని సభ్యుడిగా ఎలా చేర్చుతారని, వక్ఫ్ అంటేనే నా దృష్టిలో ఓ ప్రార్థనా స్థలం అని అన్నారు. వక్ఫ్ బిల్లుపై ప్రధాని మోడీ మరోసారి ఆలోచించాలని ఓవైసీ సూచించారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో వక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశ పెట్టగా.. లోక్ సభ, రాజ్యసభ, రాష్ట్రపతి ఆమోదం తో అది చట్టంగా మారింది. అయితే కేంద్రం తీసుకొచ్చిన ఈ వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా ఇప్పటికే కేరళ, తమిళనాడు, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.

# శతజయంతి వేడుకలు జరుపుకున్న లక్కాకుల ఐలయ్య






**కేసముద్రం, ఏప్రిల్ 13, (తరంగాలు)**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో విలేజ్ కి చెందిన లక్కాకుల ఐలయ్య 100 సంవత్సరాల జన్మదిన వేడుకలు బంధుమిత్ర సకుటుంబ సపరివార సమేతంగా అత్యంత ఘనంగా జరిగాయి.నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించిన ఐలయ్య తన నూరవ పుట్టిన రోజు వేడుకలను మనవడు అనిల్ కుమార్,ఆధ్వర్యంలో 100 వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఐలయ్యకు ముగ్గురు కూతుళ్లు,సుశీల, సముద్ర, ప్రమీల ముగ్గురు కుమారులు నరసయ్య, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ మరియు కోడళ్ళు అనసూర్య,సులోచన, వినోద, మనవాళ్ళు మనమరాలు ముని మనవాళ్లు ముని మనవరాల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.లక్కాకుల ఐలయ్య కుటుంబమే ఓ ఊరంత తయారయ్యింది.ఇక ఈ సంతానంతో కలిసి 100 వ పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నోరు పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని అప్పటి ఆహార అలవాట్లు, ఆరోగ్య నియమాలు,వాతావరణ పరిస్థితులు తన ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడ్డాయని తెలిపారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ వేయాలి





**-బావిని పునరుద్ధరణ చేయాలి సిపిఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ,బావి వద్ద నిరసన.**
**-26వ వార్డులో వెంటనే భగీరథ పైప్ లైన్ వేయాలి, పట్టణంలోని పైప్ లైన్ లేని చోట్ల పైపులైన్లు వేయాలి.**
**-సిపిఐ పట్టణ కార్యదర్శి..... పెరుగు కుమార్,**
**-మాజీ వార్డు కౌన్సిలర్.... ఎండి ఫాతిమా.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 13 తరంగాలు:**
మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డులో ఇంతవరకు మిషన్ భగీరథ పైపులైను వేయలేదని మరియు 26వ వార్డులో ఉన్న బావి నుంచి నీరు సరఫరా చేయాలని కోరుతూ నేడు సిపిఐ ఆధ్వర్యంలో ఇంటింటా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం నీళ్లు నిండుగా ఉన్న భావి వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది . ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ మాజీ వార్డు కౌన్సిలర్ ఎండి ఫాతిమాలు మాట్లాడుతూ మండుతున్న ఇండల్లో 26వ వార్డులో నీళ్ల లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని 26 వార్డులో కాకతీయ కాలనీ, భగత్ సింగ్ కాలనీ, సిగ్నల్ కాలనీ, విక్రమ్ నగర్ లలో భగీరథ పైపులైన్ వేయలేదని అన్నారు ఒకవైపు ఎండలు మండుతుంటే నీళ్లు లేక ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు వెంటనే మున్సిపాలిటీ అధికారులు స్పందించి భగీరథ పైప్ లైన్ వేసి ఆదుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ఈ వార్డులో ఎన్నో ఏళ్లుగా నీళ్ల సరఫరా చేస్తున్న పెద్ద బావి ఉన్నా కూడా ఆ బావి నుండి నీళ్లు సరఫరా చేయడం లేదన్నారు ఆ బావి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి మీటర్ ఏర్పాటు చేసి ఈ ఎండాకాలంలో వెంటనే 26వ వార్డుకు మంచినీరు అందించాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఐ చేసిన సంతకాల సేకరణకు అపూర్వ సాధారణ లభించిందన్నారు. ప్రజలందరూ నీళ్ల లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా 26వ వార్డులో పాటు పట్టణంలో అన్ని వార్డులలో లేని కాలనీలలో మిషన్ భగీరథ పైపులైను వేసి మండుతున్న ఎండల్లో ప్రజలకు నీళ్లు అందించాలని కోరారు. వెంటనే భావి పునరుద్ధరణ చేసి పైప్ లైన్ వేయాలని అంతవరకు ట్యాంకర్ల ద్వారా మంచి నీటిని సరఫరా చేయాలని పెరుగు కుమార్ ఎండి ఫాతిమా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మామిండ్ల సాంబలక్ష్మి, పార్టీ నేతలు నాంచారి దాసు , మైస శ్రీనివాస్, ఎండి షంషీర్, ఉప్పలయ్య, బొల్లలాలు,కందగట్ల వెంకన్న, దిడ్డి నరసయ్య, గౌస్ సరోజన శ్రీను మహేందర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విట్నెస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా మట్టలాదివారం


**డబ్ల్యూ టి ఎల్ ఎమ్ వ్యవస్థాపక అధ్యక్షులు పిల్లి సరిత కుమారస్వామి**



**కేసముద్రం, ఏప్రిల్ 13, ( తరంగాలు)**
కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్లో గల విట్నెస్ ఆఫ్ ట్రూ లైట్ చర్చిలో ఘనంగా మట్టల ఆదివారం జరుపుకున్నారని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పిల్లి కుమారస్వామి - సరిత తెలియజేశారు.ఈ సందర్భంగా పిల్లి కుమారస్వామి మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే కు ముందు వచ్చే ఆదివారాన్ని మట్టలాదివారంగా జరుపుకుంటారని అన్నారు.ఇది చరిత్రలో చాలా ప్రతిష్టాత్మకంగా జరుపుకునే వేడుక అని తెలియజేశారు.ఏసుక్రీస్తు మానవాళి రక్షణ కొరకు సిలువ మీద తన ప్రాణమును త్యాగం చేయుట కొరకు ఈ లోకంలో ఆయన పుట్టాడని అయితే ఆయన సాత్వికుడుగా మరియు దీన మనసు గలవాడుగా తెలియచెప్పే సూచనగా ఒక గాడిద పిల్ల మీద బట్టలు పరిచి ఆయనను కూర్చుండబెట్టి త్రోవ వెంబడి కూడా బట్టలు పరుస్తూ చెట్ల కొమ్మలను పరుస్తూ ఎంతో ఉత్సాహంగా సంతోషగానాలతో యేసు ప్రభువు వారికి స్తోత్ర నాదాలు చేస్తుండగా యెరూషలేము దేవాలయంలోనికి ఊరేగింపుగా ఆయనను తీసుకొస్తున్న సందర్భాన్ని జ్ఞాపకం చేసుకుంటూ క్రైస్తవులు మట్టలదివారంగా జరుపుకుంటారన్నారు.ఈ సందర్భంగా భక్తులు అందరు కూడా ఏసుక్రీస్తుకు స్తుతులు చెల్లిస్తూ కీర్తనలను ఆలపించి ఆయన సాత్వికాన్ని దీన మనసును జ్ఞాపకం చేసుకుంటూ ఆయనను కొనియాడారు.ఈ వేడుకలో డోలి రాములు,దాసరి యాకంబ్రం,ప్రశాంత్,పిల్లి రాము, పూస లక్ష్మయ్య,భరత్ భూషణ్,సుగుణ,సౌజన్య,స్వాతి,సౌందర్య,మాధురి,నవ్య ,అర్చన,ఆశ్రయ ,బుజ్జమ్మ,మహిత తదితరులు పాల్గొన్నారు.
ద

# దుర్గమ్మ ఆలయానికి మహబూబాబాద్ ఎంపీ,ఎమ్మెల్యేలు విరాళం అందజేత






**కేసముద్రం, ఏప్రిల్ 13, (తరంగాలు)**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ని బ్రహ్మంగారి గుడి తండాలో నిర్మిస్తున్న కనకదుర్గ ఆలయానికి మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ రూ 20,516 విరాళం అందజేశారు.అదేవిధంగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ రూ 20,000 విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు,జాటోత్ హరీష్ నాయక్ వేముల శ్రీనివాస్,వార్డ్ మెంబర్ బానోత్ బాలు నాయక్,గుగులోత్ రమేష్,పీరు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గొడుగు వీరయ్య జ్ఞాపకం
# ఈ మొక్కలో జీవించి ఉంటాడు

**హరిత మిత్ర అవార్డు గ్రహీత...ద్యైద వెంకన్న.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 13 తరంగాలు:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో కొంత కాలంగా అనారోగ్యంతో చికిత్స తీసుకుంటూ 3వ తరికున మృతి చెందిన విషయం తెలిసిందే ఈరోజు గొడుగు వీరయ్య పెద్ద కర్మ సందర్భంగా గొడుగు శ్రీనుకు హుండీలో మందారం మొక్కలు పెట్టీ బహుకరించారు.ఈ కార్యక్రమంలో అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు గణపురపు అంజయ్య,పెనుగోండ రామారావు,దొంతు పురుషోత్తం,మా అసోషన్ అధ్యక్షులు బొడ్డుపల్లి ఉపేందర్,కళాకారుడు కొమిరే వెంకన్న, విలేకరులు. తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ చిలువేరు ఆశీర్వాదం



**కేసముద్రం, ఏప్రిల్ 13, ( తరంగాలు)**
కేసముద్రం మున్సిపాలిటీ విలేజ్ కేసముద్రం కి చెందిన లక్కాకుల వినోద-సత్యనారాయణ, దంపతుల కుమారుడు వంశీకృష్ణ, వివాహంభావనతో జరగగా వివాహ మహోత్సవానికి గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్,హాజరై నూతన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొంతం కోటేష్,చిన్న మల్లయ్య లక్కాకుల సత్యనారాయణ, ఉట్కూరు అశోక్ గౌడ్,చీకటి సురేష్,కీర్తి సురేందర్, పింగళి సంతోష్, చాగంటి శ్రీను, కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు...

# మస్జిద్ ఏ రహ్మాతియ అమీరోద్దిన్ బాబా దర్గా నూతన కమిటీ ఎన్నిక



**కేసముద్రం,ఏప్రిల్ 13, (తరంగాలు)**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో మజీద్ ఏ రహ్మతీయ అమీరుద్దీన్ బాబా దర్గా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.కమిటీ సభ్యులుగా యండి అమీర్ పాషా, ఉపాధ్యక్షులు ఎస్కె యూసుఫ్ మరియు యండి యాకూబ్ పాషా (786),ప్రధాన కార్యదర్శి ఎస్కె అజారుద్దీన్,సహాయ కార్యదర్శి యాకూబ్ పాషా,కోశాధికారి యండి అఖిల్ పాషా కార్యవర్గా సభ్యులు,ఎస్కె రబ్బానీ,ఎస్కె మహమ్మద్,ఎస్కె మైబెల్లీ, ఎస్కె జమలొద్దిన్,యండి భాష మియా ఆర్.ఎం.పిలను ఎన్నుకోవడం జరిగింది.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న అల్లం నాగేశ్వరరావు - రామా దంపతులు



**కేసముద్రం,ఏప్రిల్ 13, (తరంగాలు)**
హేమంత్ మొదటి పుట్టినరోజు వేడుకల్లో కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా, అల్లం రమ-నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో లక్ష్మీ సాయి గార్డెన్స్ నందు దిడ్డి శరత్-కోమల ల కుమారుడు హేమంత్ మొదటి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. అల్లం రమ-నాగేశ్వర్ రావు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్,సీనియర్ నాయకులు బదవత్ శంకర్, బోడా వెంకన్న,తోట అఖిల్, ఎండీ సమీర్,హరి కృష్ణ,పని,నర్సింగ్,శ్రీనాథ్,కార్తీక్, నిఖిల్, సాయి, లలిత,తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ కాంగ్రెస్ శిక్షణ తరగతులకు హాజరై విజయవంతం చేయాలి.



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 13 తరంగాలు:**
మహబూబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కి చెందిన ఆదివాసీ నాయకుల తో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, డి సి సి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ మాట్లాడుతూ 19.20.21వ తేదీలలో జరగబోయే కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో హన్మకొండ హరిత హెూటల్ లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. కావున హాజరై విజయవంతం చేయాలని అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీ గిరిజనుల కోసం చేస్తున్న అభివృద్ధి పనులను అంతేకాకుండా వారి కోసం తీసుకువచ్చిన భూ హక్కు చట్టాలు కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆదివాసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ జి.వెంకన్న ,ఆదివాసీ జిల్లా అధ్యక్షుడు బోడ రవి,ఆదివాసీ జిల్లా వైస్ చైర్మన్ బోడ పద్మ, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ బయ్యారం మండల అధ్యక్షులు భూక్య రవి నాయక్ వీరితో పాటు ఆదివాసీ జిల్లా నాయకులు,మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## గురువుల సన్మానంతో హృదయాన్ని తాకిన ఘట్టం



**పర్వతగిరి, ఏప్రిల్ 13(తరంగాలు):** 25 సంవత్సరాల అనంతరం ఒకే దగ్గర చదువుకున్న మిత్రుల కలయికతో,తరగతి గదుల జ్ఞాపకాలతో, నవ్వులు, ఆనందభాష్పాలతో పూర్వ విద్యార్థులు కలుసుకొని తమ బాల్య జ్ఞాపకాలను స్మరించుకున్నారు. వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన 2000-2001 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అందరినీ భావోద్వేగానికి గురిచేసింది.ఈ సందర్భంగా వారు తమ జీవితాల్లో ఎదురైన చేదు అనుభవాలను,వాటిని ఎలా అధిగమించారో, సాధించిన విజయాలను,ఇంకా సాధించాల్సిన లక్ష్యాలను పంచుకున్నారు.వీరిలో కొందరు ఇంజినీర్లుగా, ఉపాధ్యాయులుగా, వ్యాపారవేత్తలుగా జీవితంలో స్థిరపడ్డారు.తమ విద్యార్థి దశలో గొప్ప వ్యక్తులుగా మారేటట్లు చేసిన గురువులను గుర్తుచేసుకొని,వారిని ప్రత్యేకంగా సన్మానించడం ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది.గురువుల సలహాలు,మార్గదర్శనం జీవితాన్ని ఏ విధంగా మలుపు తిప్పుతోంది,ప్రతీ ఒక్కరూ గుర్తుచేసుకున్నారు.అందరూ కలిసి కొన్ని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకొని,పాత ఫొటోలు చూస్తూ,గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ విధంగా గురువులను,స్నేహితులను కలుసుకోవడం జీవితంలో ఒక మర్చిపోలేని రోజు అని,ఈ రోజు ఒక మధురానుభూతిగా మిగిలిపోతుందని, సంతోషంతో వీడ్కోలు తీసుకున్నారు.

# వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు ను వెనక్కి తీసుకోవాలని హైదరాబాద్లో జరిగే ధర్నాలో పాల్గొన్న కల్వకుర్తి ముస్లిం జేఏసీ నాయకులు





**కల్వకుర్తి.ఏప్రిల్ 13. తరంగాలు ప్రతినిధి.** 300 ఏళ్ల క్రితం నాటి ఆస్తులకు ఇప్పుడు డాక్యుమెంట్లు అడగడం సిగ్గుచేటు కల్వకుర్తి పట్టణంలోనీ అల్విజాన్ మస్జిద్ దగ్గర ఈరోజు దేశవ్యాప్తంగా పార్లమెంట్ ముస్లింలకుసంబంధించిన వక్ఫ్ బోర్డు బిల్లునుప్రవేశపెట్టిన దానికివ్యతిరేకంగా ఈరోజు రాష్ట్ర ముస్లిం జేఏసీ పిలుపు మేరకు హైదరాబాద్ ట్యాంక్ బండ్ దగ్గర జరిగిన మహా ధర్నాలో కల్వకుర్తి ముస్లిం జేఏసీ 40 వాహనాలలో ముస్లిం మైనార్టీలు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు సొంత ఆస్తుల మీద కేంద్రప్రభుత్వం పెతనం చెలాయించాలని చూస్తుందని అందుకే బిల్లును వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు.ముస్లింలకు రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను హరించడానికే వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశ పెట్టారని.ఇది మైనారిటీలను అణిచివేసే కుట్ర అని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి వ్యతిరేక బిల్లు. దేశ వ్యాప్తంగా ముస్లింల మనోభావాలు దెబ్బతీయడమే నియంత మోడీ అజెండాఅని.పార్లమెంట్ ముందుకు సవరణ బిల్లు రావడం అంటే చాలా సిగ్గుచేటు అని దేశ చరిత్రలో ఒక మాయని మచ్చగా మిగిలిపోయే ఒక చర్య అని. ఈ బిల్లు ద్వారా మత విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పా మరొకటి కాదనీ.వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేయడం కోసమే ఈ పన్నాగం. దేవుడికి ఇచ్చిన ఆస్తిని కాజేసి మోడీ బినామీలకు,మోడీ దోస్తులకు వక్ఫ్ ఆస్తులను దారాదత్తం చేసే కుట్ర చేస్తున్నారనివక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ దేశంలో 20 కోట్ల మంది ముస్లింలు ఆందోళనలు చేస్తున్నావారి వేదన వినకుండా బిల్లును చట్టసభల్లో ప్రవేశపెట్టడం ప్రజాస్వామ్య విద్రోహ చర్య అని. ముస్లిం సమాజ ఆవేదనను పరిగణనలోకి తీసుకోకపోవడం మోడీ నియంతృత్వ విధానానికి నిదర్శనం అని.వక్ఫ్ఆస్తుల పర్యవేక్షణ కలెక్టర్లకు అప్పగించడం,వక్ఫ్ బోర్డులో అన్యమత సభ్యులను నియమించడం, వక్ఫ్ ఆస్తులు 12 ఏళ్ళుగా ఎవరి అధీనంలో ఉంటే వారివే అనడం,300 ఏళ్ల క్రితం నాటి ఆస్తులకు ఇప్పుడు డాక్యుమెంట్ లుఅడగడం,వక్ఫ్ బోర్డుకి భూములు వితరణ చేయాలంటే 5 ఏళ్లు ఇస్లాం ధర్మాన్ని ఆచరించాలని నిబంధన పెట్టడం అంటే ముస్లింల మనోభావాలను దెబ్బతీసే వ్యతిరేక చర్యలే మైనారిటీల ప్రయోజనాలను దెబ్బతీసే బిల్లుకుమద్దతు పలకడం దారుణం.ఇది అత్యంత శోచనీయం. సెక్యులర్ పార్టీ ముసుగు తొలగింది.వక్ఫ్ ఆస్తులను కాపాడుతామని హామీలు ఇచ్చి, మరోపక్క పార్లమెంట్ లో సవరణ బిల్లుకు మద్దతు పలకడం పచ్చి మోసం. ఈ బిల్లు వెనక్కకు తీసుకునే వరకు తమ పోరాటం ఆగదని ఈరోజు జరిగే బహిరంగ సభ కు ముస్లిం మైనార్టీలు నలువైపుల నుండి వచ్చి ప్రభంజనం సృష్టిస్తారని ఈ ప్రభంజనాన్ని చూసి మోడీ వక్ఫ్ బోర్డు బిల్లును రద్దు చేయడం ఖాయమని వారు అన్నారు.

# వివేకానంద విగ్రహ ఏర్పాటుకు డోకూరి ప్రభాకర్ రెడ్డి సహకారం



**తలకొండపల్లి. ఏప్రిల్ 13. తరంగాలు ప్రతినిధి** తలకొండపల్లి మండల పరిధిలో గల సంగాయపల్లి గ్రామంలో స్వామివివేకానంద విగ్రహం ఏర్పాటుకు తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి 30 వేల రూపాయలను ఆర్థిక సాయం చేశారు.అలాగే గ్రామ పెద్దలు తిరుపతిరెడ్డి, జనార్ధన్ రెడ్డి,చుక్కారెడ్డి ,రవీందర్ రెడ్డి, మరియు ప్రజలు యువకుల సహకారంతోగ్రామంనడిబొడ్డున స్వామివివేకానంద విగ్రహ ఏర్పాటుకు పెద్దలు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తామని తెలియజేశారు. గ్రామ అభివృద్ధికి, యువతలో దేశభక్తి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ప్రతీకగా వివేకానంద స్వామి విగ్రహాన్ని సంగాయపల్లి గ్రామంలో ఏర్పాటు చేయనున్నట్లు గ్రామ పెద్దలు ప్రకటించారు. వివేకానంద స్వామి యొక్క జీవితం, సిద్ధాంతాలు యువతకు మార్గదర్శిగా ఉంటాయని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. విగ్రహ నిర్మాణానికి కావాల్సిన స్థలం కేటాయించడమేకాక, అవసరమైన విరాళాల సేకరణ,నిర్మాణ పనులకు సహకారం అందజేయడానికి గ్రామస్తులు ముందుకు వచ్చినట్లు గ్రామ యువకులు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో సాంస్కృతిక, మానసిక ఎదుగుదలకు తోడ్పడే మార్గం సిద్ధమవుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. స్వామి వివేకానంద విగ్రహ ఏర్పాటు చేస్తున్న పెద్దలందరికీ గ్రామ యువకులు జనార్ధన్ రెడ్డి, శివప్రసాద్,జిల్లెల్ల శ్రీనివాసరెడ్డి రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,నరేందర్ రెడ్డి,కేశవులు గౌడ్,నరేష్ గౌడ్, కొండల్ గౌడ్,దిలీప్ కుమార్ ,నాగరాజు గౌడ్,సతీష్ కుమార్,సురేష్ గౌడ్ ధన్యవాదాలు తెలియజేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 13(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం, సిద్దాపురం గ్రామాలలో ఏర్పాటుచేసిన పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం రోజున పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు దళారులకు దాన్యము అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని కోరారు.కేంద్రంలో రైతులు సీరియల్ నెంబర్ను నమోదు చేయించుకోవాలని, సీరియల్ ప్రకారము కాంటవేయాటం జరుగుతుంది అని ఆయన అన్నారు.ధాన్యం తేమశాతం17%లోపు ఉండాలని, నాణ్యత కలిగిన ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సిఈఓ యాస కిరణ్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,అఖిలపక్షం నాయకులు కొమిరెల్లి రాంరెడ్డి, తోల్పునూరి అంజయ్య గౌడ్,పిసరి మీథిన్ రెడ్డి,కొన్న అంజయ్య యాదవ్,తుమ్మల రవిందర్ రెడ్డి, కొమిరెల్లి మల్లారెడ్డి,కొమిరెల్లి వెంకట్ రెడ్డి,ఏనుగు కృష్ణారెడ్డి, బొబ్బల అంజిరెడ్డి, బట్టు రామచంద్రయ్య, నోముల అంజిరెడ్డి,నాగం వెంకట్ రెడ్డి, రైతులు నాగం లలిత,కొమిరెల్లి సుగుణమ్మ, తోటకూరి శ్రీశైలం యాదవ్, కావటి లింగస్వామి యాదవ్, కోన్న మల్లేశం,గాజుల సాయిలు, బట్టు మంగమ్మ, బొంత సుజాత,నోముల సరిత, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ మండల అధ్యక్షుడిగా గుగులోత్ రవీందర్ ప్రధాన కార్యదర్శిగా బొంత సురేష్.





**చెన్నారావుపేట ఏప్రిల్ 13 (తరంగాలు)** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ మండల కమిటీ అధ్యక్షునిగా గుగులోత్ రవీందర్ నాయక్ మండల ప్రధాన కార్యదర్శిగా బొంత సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ యొక్క ఎన్నిక జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఎలుగండ్ల వెంకటేష్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్ రెడ్డి గౌరవ అధ్యక్షుడు గుగులోత్ అమృనాయక్ వరంగల్ జిల్లా ఇంచార్జీ పూర్ణ కుమార్ ల ఆదేశానుసారం చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో ఆదివారం నాడు ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాట కుమారస్వామి మన్నెం వీరేందర్ రెడ్డిలు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పౌరులకు ఓ వజ్రాయుధం లాంటిదని దానిని ఇచ్చిన పథకాలను సద్వినియోగం పరుచుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు అయిన అధ్యక్షకార్యదర్శులురవీందర్, సురేష్ లుమాట్లాడుతూప్రభుత్వంలో అధికారులు ప్రజలకు ఏర్పాటు చేసిన నిధులను సరియైన పద్ధతిలో సద్వినియోగం చేయడం లేదని అలాంటి ప్రభుత్వాలకు అధికారులకు ప్రజలకు వారధిగా పనిచేస్తామన్నారు. ఈఅవకాశాన్నిచ్చిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల అధ్యక్షుడు గూడెం అమరేందర్ నెక్కొండ మండల అధ్యక్షుడు జాటోత్ అనిల్ నాయక్,చెలుకలపెల్లిరాజు, పోగుల అశోక్ ,తొగరుబుచ్చిరెడ్డి ,గూగులోత్ వీరన్న,బానోత్ మాజ్య,. మాలోత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# భాజపా గావ్ చలో బస్తీ చలో



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్13(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఒక్కరోజు ముందుగా అంబేద్కర్ విగ్రహాన్ని పాలతో శుద్ధి చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరెళ్ళ రమేష్ మాదిగ సంఘీభావం తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు సుధాగాని శ్రీహరి గౌడ్, ఎస్సీ మోర్చా కార్యదర్శి గజ్జెల్లి మధు, బిజెపి నాయకులు కందుల సంతోష్, విజయ్, కప్పల రాజు, కే నవీన్ ,వేల్పు శ్రీశైలం, మారబోయిన కృష్ణ, పిట్టల భిక్షం, ఏసబోయిన సత్తయ్య, బోయిని నాగరాజు, ఎలిమినేటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# 55వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సరోజనకు అందచేత

## తాజామాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా చేతుల మీదుగా అందుకున్న లబ్ధిరాలు



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 13(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన సరోజన 55000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సహకారంతో మంజూరు కావటం జరిగింది. మంజూరు అయిన చెక్కును తాజామాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా చేతుల మీదుగా లబ్ధిరాలికి చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజామాజీ ఎంపిటిసి సోలిపురం మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సామ నల్లారెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ మంటి పెల్లి మత్స్యగిరి యూత్ కాంగ్రెస్ నాయకులు గుండెబోయిన నవీన్, వస్పరి కిరణ్, దుర్గం మచ్చగిరి, ఇతరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి





## సిపిఎం ఆలేరు పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్

**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్13(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మరియు పట్టణంలోని బస్టాండ్ వద్ద ఆదివారం రోజున సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా పేద మధ్య తరగతి వర్గాల మీద భారాలు మోపే విధంగా పరిపాలన సాగిస్తుందని, ఆదానీ అంబానీల ఆస్తులు వందల రేట్లు పెరుగుతున్నప్పటికీ దేశంలో పేదరికం నిరుద్యోగం విలయతాండవం చేస్తున్నాయని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు దేశాన్ని అధోగతి పాలు చేశాయని పేదలు కడుపునిండా అన్నం తినే పరిస్థితిలేక కొట్టు మిట్టాడుతున్నారని అన్నారు. ప్రపంచ ఆకలి సూచిలో భారతదేశం 104వ స్థానానికి పడిపోయిందని ఏ విధంగా దేశ పరిస్థితులను చూసిన దేశం అన్ని రంగాలలో వెనుక బాటులో ఉందని అన్నారు. గతంలో గ్యాస్ ధరలు పెంచినప్పటికీ పేదలకు ఉచితంగా ఇచ్చినటువంటి ఉజ్వల యోజన వినియోగదారులపైన భారం మోపలేదని కానీ ఈసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉజ్వల యోజన పథకం లబ్ధిదారులకు సైతం 50 రూపాయలు గ్యాస్ పెంచడం కేంద్ర ప్రభుత్వం దోపిడీకి నిదర్శనం అని అన్నారు. గత 12 సంవత్సరాల బిజెపి పాలనలో గతంలో ఈ దేశాన్ని పరిపాలించిన అందరు ప్రధానులు చేసిన అప్పు కంటే మన నరేంద్ర మోడీ ఈ 12 సంవత్సరాల కాలంలో పదిరెట్లు అప్పు పెరిగింది అని అన్నారు. లక్షల కోట్లుగా తీసుకొస్తున్న అప్పు మరియు పెరిగిన సరుకుల ద్వారా పన్నుల ద్వారా వస్తున్నటువంటి లక్షల కోట్లు ఉన్నాయో ఎటువైపు పోతున్నాయో తెలియక దేశ ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు. పన్నులు పెరిగినప్పటికీ దేశంలో ఎవరికి ఉద్యోగ అవకాశాలు కల్పించలేదనీ, కొత్త పరిశ్రమలు స్థాపన జరగలేదని,మరి దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడంలోనే బిజెపి ఆర్ఎస్ఎస్ అనుకూల శక్తులకు దాసోహం అయిన కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని అన్నారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల వల్ల పరోక్షంగా ప్రభావం పడి నిత్యావాసర సరుకుల ధరలు ఆకాశాన్నంటాయని వెంటనే నియంత్రణ కోసం పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోరీగాడి రమేష్, బొప్పిడి యాదగిరి, చెన్న రాజేష్, కాసుల నరేష్, మాదాని నవీన్, మోరీగాడి అశోక్, ఎండి మతిన్, ఎండి చెక్క పరశు రాములు ఖలీల్ బర్ల సిద్దులు, ఖడ్గం సుదర్శన్, సాయిని కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు చిత్ర పటానికి పాలాభిషేకం

### శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో




**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 13(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో త్రిపుడు 600 నుండి 800 వరకు పెంచినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు తుమ్మల నాగేశ్వరరావులకి ఆదివారం రోజున పాలభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు తౌర్ర విష్ణు, ఉపాధ్యక్షులు సుల్తాన్ పురుషోత్తం, గర్దాస్ లింగయ్య, కోశాధికారి సాయిని శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు అంబటి రాజయ్య, బొజ్జ వెంకటేష్, రచ్చ రమేష్, బోడ యాదగిరి,సంఘ సభ్యులు సుల్తాన్ కృష్ణమూర్తి, వంగరి బుచ్చి రాములు, ఎలగందుల దేవదాసు, గుర్రం నరసింహ, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, సలహాదారులు రచ్చ బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన పిఏసిఎస్ చైర్మన్, వైస్ చైర్మన్





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 13(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని తుమ్మలగూడెం, నిధానపల్లి, భోగారం,కొమ్మాయిగూడెం గ్రామలలో ఐకెపి మరియు పిఏసిఎస్ వద్ల మార్కెట్ సెంటర్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వలిగొండ- రామన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి మరియు పిఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డిలు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ పెదగోని వెంకటేష్, సీనియర్ నాయకులు పూస బాల నరసింహ, కునూరు గోపాల్, రామచంద్ర రెడ్డి, గుత్తా నర్సిరెడ్డి, వనం చంద్రశేఖర్, అంజి రెడ్డి, జమీర్ రొద్దీన్, ఐలయ్య, కొండ శేఖర్, హరి ప్రసాద్, అధికారులు,ఆయాగ్రామాల రైతులు, ఆయాగ్రామాల నాయకులు, మహిళా సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రజలపై మోయలేని భారం , పెంచిన వంట గ్యాస్ ధరను పెట్రోల్, డీజిల్ వెంటనే ఉపసంహరించుకోవాలి


### పేద ప్రజల నడ్డి విరుస్తున్న ధరలు



**చెన్నారావుపేట ఏప్రిల్ 13 (తరంగాలు)** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ బండపై రూ. 50ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈరోజు చెన్నారావుపేట మండల కేంద్రంలో సిపిఎం పార్టీ చెన్నారావుపేట. మండల నాయకులు జన్ను రమేష్ పాల్గొని. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరరూ 50కి పెంచడం మూలంగా గ్యాస్ ధర876 నుండి 905 పెరగడం మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారంపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలం నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి పెరిగిన ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ధరల మీద ధరల తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై గ్యాస్ ధరలుమోపటందారుణమని అని ప్రశ్నించారు. అంతర్జాతీయ వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతుందని ఆరోపించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంత వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాద్ ఎమ్మెల్యే

### డా" భూక్యా మురళి నాయక్ దంపతులు.



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 13 తరంగాలు:** మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని వి ఆర్ ఎన్ గార్డెన్ లో వివాహం జరుగుతున్న నూతన వధూవరులు చి"బేతమల్ల సాయి కిరణ్ - ఇందిర ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ వారి సతీమణి మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమ మురళీనాయక్. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట మహబూబాబాద్ పట్టణ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సన్మానించిన సిపిఐ జిల్లా నాయకులు



**మహబూబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 13 తరంగాలు:** సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ని ఘనంగా సన్మానించిన శ్రీ చైతన్య ఒకేషనల్ మరియు పారా మెడికల్ కాలేజ్ చైర్మన్ చల్లగాలి మోజస్ రాష్ట్రవ్యాప్తంగా వోకేషనల్, పారామెడికల్ కాలేజీల విద్యార్థుల స్టైఫండ్స్ గురించి శాసనసభలో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి, అనేక ఇబ్బందులు పడుతున్న యజమాన్యాన్ని ప్రభుత్వం ఆర్ టి ఎఫ్,స్టైపండ్స్ విడుదల చేసి ఆదుకోవాలని సూచించారు. ఇట్టి విషయమై ఈరోజు వరంగల్ లో ప్రత్యేకంగా కూనంనేని సాంబశివరావు సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి, జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, అజయ్ సారధి లతో కలిసి కలిసి ఘనంగా సన్మానించి కాలేజీల సమస్యలను త్వరతగతిన పరిష్కరించే విధంగా చూడాలని చల్లగాలి మోజాస్ కూణంనేని సాంబశివరావు దృష్టికి తీసుకువచ్చారు.

## గంగదారి సుధీర్ కుమార్ కు జాతీయ సేవా రత్న పురస్కారం



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 13(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త గంగదారి సుధీర్ కుమార్ కు జాతీయ సేవ రత్న పురస్కారం లభించింది. సామాజిక సేవలో విశిష్ట సేవలు అందించినందుకు గాను ఆయన ఈ అవార్డు అందుకున్నారు.తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారి ఆధ్వర్యంలో జాతీయ సేవా రత్న అవార్డు - 2025 జాబితాలో తనకు స్థానం దక్కింది.ఆదివారం హైదరాబాదులోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో జరిగిన విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జాతీయస్థాయి అవార్డు ప్రధానోత్సవం కార్యక్రమం సందర్భంగా తెలంగాణ శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ చేతుల మీదుగా గంగదారి సుధీర్ కుమార్ ని శాలువాతో ఘనంగా సత్కరించి, ప్రశంస పత్రంతో పాటు జాతీయ సేవా రత్న అవార్డును అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి ఆర్ శ్రీనివాస రాజు, స్టేట్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, అనుపమ,వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉప్పరపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో బిజెపి ప్రభ బండి





**చెన్నారావుపేట ఏప్రిల్ 13 (తరంగాలు)** చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలోని గుడి చైర్మన్ ఊడుగుల వేణు ఆధ్వర్యంలోశ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతిలో కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు సందర్భంగా అతిథిగా వచ్చిన జిల్లా కౌన్సిల్ నెంబర్ దుంక దువ్వ రంజిత్ పాల్గొని జీడిగడ్డ తండా గ్రామం నుండి మేకపోతుల తోటి బిజెపి ప్రభ బండి భూక్య హరీష్ ఇంటి వద్ద నుండి బయలుదేరిన ప్రభ బండి శ్రీ రామలింగేశ్వర స్వామి గుడి చుట్టూ ప్రదర్శనలు చేశారు కార్యక్రమానికి.విచ్చేసినటువంటి చెన్నారావుపేటమండల సీనియర్ నాయకులు సంగెం శంకర్, బూత్ అధ్యక్షులు విజయ్, కుమార్ రెడ్డి, సుమన్ , లింగాపురం బూత్ అధ్యక్షులు చీకటి చిరంజీవి, బక్కతట్ల రవీందర్,సన్నీ, కల్నాయక్ తండ నరేష్, రాజు, లచ్య, భాను, హర్య నాయక్, కిషన్ గ్రామ ప్రజలు, అధిక సంఖ్యలో మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు పట్టణంలో హనుమాన్ శోభాయాత్రలో

# పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





హనుమాన్ శోభాయాత్రలో డాన్స్ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 13(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య హనుమాన్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆ తర్వాత శోభయాత్రకు విచ్చేసిన బీర్ల అయిలయ్యకి కార్యక్రమ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. హనుమాన్ శోభయాత్రలో హనుమాన్ పాటలకు ఎమ్మెల్యే బీర్ల



అయిలయ్య యువతతో కలసి డ్యాన్స్ చేశారు.ఈకార్యక్రమంలో ఆలేరు మండల పట్టణ



కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, హిందూ బంధువులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ పై నుండి పడి వృద్ధురాలు మృతి



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 13(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం పెద్ద పడిశాల గ్రామంలో ఆదివారం ట్రాక్టర్ పై నుండి పడి గైగుళ్ళ రామక్క(68) అనే వృద్ధురాలు మృతి.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## శుభకార్యానికి హాజరైన తరాల అర్చన వీరేష్ దంపతులు



**కేసముద్రం, ఏప్రిల్ 13, (తరంగాలు)** కేసముద్రం మున్సిపాలిటీ లో బ్రహ్మంగారి గుడి తండాకు చెందిన బానోత్ మోహన్ కూతురు పుట్టిన రోజు మరియు చెవులు కుట్టించు కార్యక్రమం కురవి వీరభద్ర స్వామి ఆలయంలో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి కేసముద్రం మండల కాంగ్రెస్ నాయకులు తారాల అర్చన – వీరేష్ యాదవ్,మరియు టౌన్ మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రభు రాణి తదితరులు పాల్గొని చిన్నారులకు శు భాకాంక్షలు తెలియజేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎంపీ బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్





**రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం**
**-దేశంలోనే మొదటిసారి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే...**
**-రైతు భరోసా తో పాటు సన్నాలకు 500బోనస్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమే... -రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది...**
**ఎంపీ బలరాం నాయక్ డోర్నకల్ ఎమ్మెల్యే**

**నర్సింహులపేట ఏప్రిల్ 13, తరంగాలు:** రైతులు క్షేమంగా ఉండాలి... రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు 500రూపాయల బోనస్ అందిస్తుందని, రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ అన్నారు. నర్సింహులపేట మండలంలో ముంగిమడుగు వంతడపుల ఐ.కే.పీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ , డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా అందిస్తూ సన్న వడ్లకు మార్కెట్ ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు. రైతులకు నష్టం కలగకుండా, కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూసుకోవాలని అన్నారు. రెండు రకాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దొడ్డు రకం, సన్న రకం వడ్లను వేరు వేరుగా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం అమ్మిన రైతులకు రెండు, మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే తెల్ల రేషన్ కార్డుదారులకు రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, ఇందులో భాగంగానే సన్న వడ్లకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళల ద్వారా నిర్వహించాలానే ఐ.కే.పీలకు కొనుగోలు కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాని, రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ , మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మెరుగు సత్యనారాయణ , ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులు ఎండీ. మహబూబ్ ఖాన్, డప్పు కాటి వెంకన్న తోట సురేష్, చిర్ర సతీష్, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, అమీర్ పాషా,మండల యూత్ అధ్యక్షులు పొన్నం శ్రీకాంత్,నీలం వెంకన్న , అనిల్ వంతడపుల గ్రామపార్టీ అధ్యక్షులుమధు, మాజీ సర్పంచ్ యాకయ్య బొబ్బ సోమిరెడ్డి, శేరి రామకృష్ణ స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఐకేపీ, సివోలు శోభ, బీముడు,నరసయ్య వీరయ్య, మల్సూరు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందించిన గౌటే ఫౌండేషన్



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 13(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో ఇటీవల మరణించిన దోతీ పెద్ద ఏకులో కు గౌటే ఫౌండేషన్ చైర్మన్ గౌటే లక్ష్మణ్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో చుంచు నారాయణ, పూస రాజు, దోతీ శ్రీకాంత్, నాగపూర్ ప్రవీణ, గౌటే కృష్ణ, గౌటే సతీష్, గౌటే అరుణ్, గౌటే భాస్కర్, ఎనబోయిన వెంకటేష్, కప్పురి మహేష్, శివ, అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన జంటలను ఆశీర్వదించిన పలువురు





**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 13,(తరంగాలు ):** మండల కేంద్రం లోని వడ్డేగూడెం గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ పట్టపూరి తిరుపతమ్మ- సదయ్య గౌడ్ దంపతుల సోదరుని కుమారుడు (పట్టపూరి కవిత-కృష్ణ గౌడ్ దంపతుల కుమారుడు), అఖిల్ గౌడ్-సిగ్నేశ్వరి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కుల్లా మోహన్ రావు -మల్లికాంబ దంపతుల కుమారుడు కార్తీక్-వనజల వివాహా శు భ కార్యాలు తోరూరు, గిర్నిబావిలో జరుగగా అట్టి శుభ కార్యాలకు హాజరయి నూతన దంపతులను ఆశీర్వదించిన జఫర్గడ్ పాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుజ్జరి రాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గాదేపాక అయోధ్య, బొమ్మినేని పెద్దిరెడ్డి ,మారపల్లి ప్రభాకర్ కుటుంబ సభ్యులు బందు మిత్రులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారమే ఏకైక లక్ష్యంగా పనిచేయాలి

# మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ

**పర్వతగిరి,ఏప్రిల్ 13(తరంగాలు):** మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరుగుతున్న మహనీయుల స్ఫూర్తి యాత్ర ఆదివారం రోజు మండలానికి చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పర్వతగిరి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి యాత్రను తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య ,బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ రాజు, టిఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు బొట్ల రమేష్ ,ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్,హ్యూమన్ రైట్స్ కన్వీనర్ గారే జయరాజు, స్వేరోస్ నాయకులు జంగిలి యాకయ్య ప్రారంభించడం జరిగింది. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 5 బాబు జగ్జీవన్ రామ్, ఏప్రిల్ 11 మహాత్మ జ్యోతిరావు పూలే ఏప్రిల్ 14వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహనీయుల స్ఫూర్తి యాత్రను వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో ప్రారంభించడం జరిగిందని, ఈ యాత్ర పర్వతగిరి మండలానికి చేరుకోవడం జరిగిందని తెలియజేశారు. కులం, అంటరానితనం,అసమానత్వం, అన్యాయం, అభద్రతలకు వ్యతిరేకంగా యుద్ధం చేసి రాజ్యాంగ హక్కులను, రాజ్యాధికారాన్ని అందించిన మహనీయులను స్మరించుకొని వారి ఆశయాలను ముందుకు తీసుకపోవడం కోసం గ్రామ గ్రామాన ఈ యాత్ర చైతన్య కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజలు రాజ్యాధికార దిశగా ప్రయాణించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా రాజ్యాంగ హక్కుల గూర్చి చైతన్య పరుస్తూ.. సామాజిక, ఆర్థిక,రాజకీయ,చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దౌలత్ నగర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు బర్ల రాజశేఖర్, యాకయ్య, సంకినేని సునీల్, చినపెల్లి శ్రావణ్, మల్లయ్య,శ్రీనివాస్, సురేష్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుకు అన్యాయం జరిగితే సహించం

**-తెలుగు భాషాభిమానులు గొంతెత్తి భాషోద్యమం చేయాలి**

**-హై కోర్టు సీనియర్ న్యాయవాది, ఆలేరు మాజీ జెడ్పిటీసి, బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు బొట్ల పరమేశ్వర్**



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 13(తరంగాలు):** ఇంటర్‌లో సంస్కృతభాషని రెండో భాషగా బోధించడాన్ని ప్రైవేటు జూనియర్ కళాశాలలు ఒక వ్యాపార సూత్రంగా మొదలు పెట్టాయి. బాగా వ్యాప్తి చేసి తెలుగును ఇంటర్‌లో లేకుండా చేయడానికి కారణం అయ్యాయని హై కోర్టు సీనియర్ న్యాయవాది, ఆలేరు మాజీ జెడ్పిటీసి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొట్ల పరమేశ్వర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ సంస్కృత భాషా సాహిత్యాలను ఎప్పుడూ తక్కువచేసి మాట్లాడడం లేదు. మాకు వాటిపైన ఎంతో ప్రేమ ఉంది. సంస్కృత సాహిత్యంలో పురాణ కథలే కాదు శాస్త్రాలు ఉన్నాయి, ఎంతో విజ్ఞానం ఉంది. నాలాంటి సంస్కృత భాషా ప్రేమికులు కూడా ఇంటర్‌లో సంస్కృతం రెండో భాషగా పెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పుడు ప్రభుత్వ కళాశాలలో కూడా ఈ పరిస్థితిని తీసుకురావడానికి ప్రభుత్వ అధికారులు కంకణం కట్టుకొని పనిచేస్తున్నారు. ఇంటర్‌లో తెలుగును రెండోభాషగా తీసుకోవాలంటే ఒకటినుండి పదో తరగతి వరకు తెలుగు రెండోభాషగా చదివి ఉండాలి. కానీ ఇంటర్‌లో సంస్కృతం రెండో భాషగా తీసుకోవాలంటే అసలు అప్పటిదాకా సంస్కృతం చదివి ఉండవలసిన అవసరం లేదు. అంటే సంస్కృతాన్ని ఒకటో తరగతి స్థాయిలో ఇంటర్ మొదటి సంవత్సరంలో చెబుతారన్నమాట. కాబట్టి ఇంటర్‌లో తెలుగుస్థాయి నేర్చుకోవడానికి 10సంవత్సరాలు అంతకు ముందు చదివి ఉండాలి దానికి ఆస్థాయి ఉంటే సంస్కృతానికి కనీసం ఐదో తరగతి స్థాయికూడా ఉండదు. ఇంటర్‌లో సిలబస్ తెలుగుది సంస్కృతానిది చూడండి తెలుగులో కావ్యపాఠాలు అంటే ప్రాచీన పద్యసాహిత్యం గ్రాంథిక వచనం, వచన సాహిత్యం, వ్యాకరణం, (సంధులు, సమాసాలు, అలంకారాలు వగైరా) ఛందస్సు ఇవన్నీ నేర్చుకొని పరీక్షలురాయాలి. కానీ సంస్కృతం సిలబస్ ఏది ఉన్నా అక్కడ అతి ప్రాథమికమైన శబ్దరత్నావళిలోని శబ్దాలు ధాతువులు బట్టీ పట్టి పరీక్షలో రాసేస్తే 80శాతానికి పైగా వచ్చేలాగా పరీక్షావిధానం ఉంటుంది. మిగతా కావ్యపాఠాలున్నా వాటిని సంస్కృతంలో రాయనవసరంలేదు. ఇంగ్లీషులో కూడా రాసే సౌకర్యం ఉందట. ఇంటర్ వరకు తెలుగు నేర్చుకుంటే ఆ పరిజ్ఞానం జీవితంలో అందరికీ ఉపయోగపడుతుంది. ఇంటర్ విద్యార్థులు తర్వాత ఏ చదువు చదివినా ఉద్యోగాలు చేసినా ఇది వారికి ఉపయోగపడుతుంది. కానీ ఇంటర్‌లో ద్వితీయ భాషగా సంస్కృతం చదివిన విద్యార్థులు తొంబై శాతం మంది ఇంజనీరింగ్ మెడిసిన్ వంటి కోర్సులకు వెళతారు. కొద్దిమంది ఆర్ట్స్ విద్యార్థులున్నా గ్రూపు పరీక్షలు సివిల్ సర్వీస్ పరీక్షలకు పోతున్నారు. అక్కడ ఈ సైన్సు విద్యార్థులకు కానీ ఆర్ట్స్ విద్యార్థులకు కానీ ఇంటర్‌లో నేర్చుకున్న సంస్కృతం అసలు సంబంధం ఉండదు. దానితో ఇంటర్ తర్వాత విద్యార్థులకు సంస్కృతం వల్ల ఏ ఉపయోగం ఉండదు. అక్కడితోనే దానితో సంబంధం పోతుంది. ఇంటర్‌లో కార్పొరెట్ కల్చర్‌తో ఉన్న ఈ సంస్కృతం వల్ల విద్యార్థులకు ఏ ఉపయోగం లేదని చెబుతున్నాము. అంతే కానీ సంస్కృతభాషా సాహిత్యాల గొప్పతనాన్ని తగ్గించడం కాని తక్కువచేసి మాట్లాడడం కానీ చేయడంలేదు. సంస్కృతాన్ని ఒక వ్యాపార వస్తువుగా చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు ఎక్కువ మార్కులు చూపే యంత్రంగా వాడుకోవడాన్నే వ్యతిరేకిస్తున్నామని ఆయన వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ఒకటి నుండి పదవ తరగతి వరకు తెలుగు తప్పనిసరిగా చదువుకోవాలనే నిబంధన పెట్టింది. అంటే తెలంగాణలోని ఏ పాఠశాలలో నైనా తప్పనిసరిగా విద్యార్థులు తెలుగు చదవాలనే నిబంధన ఉంది. ఈ కారణంగా ఇదే విద్యార్థులు ఇంటర్‌లోనికి రాగానే సంస్కృతం తీసుకోవడానికి కారణం అందులో 97, 98 శాతం మార్కులు కూడా వేస్తారని తెలుగులో అంత వేయరని ఫస్టుక్లాసు మార్కులో గొప్ప అని ప్రచారం చేసి మీ పిల్లలకు అగ్రిగేటు మార్కులు పెరుగుతాయని కళాశాలలవారు చెబుతున్నారు. అసలు పదో తరగతి వరకు చదవని భాషను ఇంటర్లో విద్యార్థులు తీసుకోవడాన్ని నిషేధించాలి. ఒకటవతరగతి నుండి పదవ తరగతి వరకు రెండో భాషగా ఏది ఉంటే అదే భాషని ఇంటర్‌లో విద్యార్థులకు ఉండాలని తప్పనిసరి నియమాన్ని ప్రభుత్వం పెట్టాలి. అప్పుడు ఇంటర్‌లో కూడా తెలుగు తప్పనిసరి అవుతుంది. ఇక సంస్కృతంలో ఉన్నత విద్య అంటే ఎం.ఏ కానీ పిహెచ్‌డి కానీ చేసినవారికి ఉద్యోగావకాశాలు కావాలి కదా అందుకని సంస్కృతాన్ని పెట్టాల్సిందే అనే ప్రభుత్వాధికారులున్నారు. నిజమే తెలుగులో ఉన్నత విద్యను చదువుకొని ఉద్యోగావకాశాలకోసం చూసేవారు నూటికి తొంబై మంది ఉంటే సంస్కృతం చదివినవారు పది మంది ఉంటారు. అంటే తొంబైశాతం ఉద్యోగావకాశాలు కల్పించడానికి బదులు పది శాతం మందికి కల్పించి ఆకారణంగా సంస్కృతాన్ని పూర్తిస్థాయిలో పెట్టి తొంబై శాతం మంది ఉన్న తెలుగులో ఉన్నతవిద్య చదువుకున్నవారికి ఉద్యోగావకాశాలను ఈ ప్రభుత్వాలు పోగొడతాయా. ఇది న్యాయమా ఇంటర్‌లో తెలుగు లేకుండా పోతే రెండు మూడు సంవత్సరాలలో డిగ్రీలో కూడా తెలుగు చదివే వారుండరు. కారణం ఇంటర్‌లో రెండోభాష తెలుగు లేకుంటే డిగ్రీలో చదివే వీలు లేదు. ఇక డిగ్రీలో తెలుగు చదివే వారు లేకుంటే విశ్వవిద్యాలయాలలో ఉన్న ఎం.ఏ. పిహెచ్.డి కోర్సులకు అసలు విద్యార్థులు లేని పరిస్థితి ఐదు లేకా ఆరు సంవత్సరాలలోనే వస్తుంది. ఇందువల్ల విశ్వవిద్యాలయాలలో తెలుగు శాఖలు మూసి వేసే పరిస్థితి వస్తుంది. ఈ కారణంగానే ఇంటర్‌లో కార్పొరేటు సంస్కృతానికి వ్యతిరేకంగా ఒక ఉద్యమాన్ని తీసుకురావలసిన పరిస్థితి ఉన్నది. ఇంటర్‌లో సంస్కృతాన్ని ఏ రాష్ట్రమైన ఆప్షనల్ గా పెట్టదలచుకుంటే తెలుగు సిలబస్‌తో సమానంగా సంస్కృతం సిలబస్ కూడా ఉండాలి. ఒకటో తరగతినుండి సంస్కృతం చదువుకున్నవారే అర్హులుగా ఉండాలి. పరీక్షలు వేరే భాషలో కాకుండా సంస్కృతంలోనే రాయాలి. కారణం తెలుగు విద్యార్థులు తెలుగులోనే రాస్తారు కాబట్టి. ఇదే సమన్యాయం కనుక.ఇలా కాని పక్షంలో ఇంటర్‌లో సంస్కృతాన్ని ప్రభుత్వాలు ఆపేయవలసి ఉంది. అందుకోసం తెలుగు భాషాభిమానులు అందరూ గొంతెత్తి భాషోద్యమం చేయవలసి ఉంది అని బొట్ల పరమేశ్వర్ పేర్కొన్నారు.

## బొమ్మలరామారం మండల కేంద్రంలో మల్లన్న స్వామి కళ్యాణ మహొత్సవం పాల్గొన్న

**ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 13(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మాలరామారం మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి గొల్ల కేతమ్మ భ్రమరాంబ దేవి జమదాగ్ని మునిరాజు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి కళ్యాణ మహొత్సవనికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వహుకులు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యని శాలువాతో సన్మానించారు.

## వడగళ్ల వానకు రాలిన ధాన్యం

**చెనుపైన ఉన్న వరిపంట నేల రాలింది**

**మార్కెట్లలో పోసిన ధాన్యం తడిసి ముద్దైంది**

**మామిడి కాయలు రాలినవి**







**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 13(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలం తేర్యాల,చామాపూరం గ్రామాలలో ఆదివారం సాయంత్రం భారీగా ఇదుగాలులతో కురిసిన వడగళ్ల వానకు వడ్లు, మామిడి కాయలు నేల రాలినవి. ఈ ఆకాల వర్షం వలన చేతికి అంది వచ్చిన వరి పంటకు భారీగానే నష్ట వాటిల్లిందని,మార్కెట్లలో పోసిన వడ్లు తడిసి పోయాయి అని ఆవేదనను వ్యక్తంచేశారు. నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరిన ఆ గ్రామాల రైతన్నలు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 13(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో సీతారాముల స్వామి కళ్యాణ మహొత్సవం సందర్భంగా మోతే సోమిరెడ్డి-సరోజన దంపతులు మరియు గ్రామ పుర ప్రముఖుల ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణ మహొత్సవం జరిపించినారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య దంపతులు, మాజీ వైస్ ఎంపీపీ పద్మ పాపయ్య, గుండ బాలాజీ దంపతులు, ఇరుకుల్లా శ్రీనివాస్ దంపతులు, మోతే లక్ష్మారెడ్డి దంపతులు, భాషబోయిన నవీన్ దంపతులు, నర్రాముల నరసయ్య దంపతులు, గడ్డం అశోక్ దంపతులు, దొంతరబోయిన వెంకన్న దంపతులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు.

# వక్ఫ్ సవరణ చట్టం రద్దు చేయాలి

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 13 తరంగాలు:** ఆదివారము మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఉర్దూ ఘర్ షాదిఖాన కంకర బోర్డ్ లో ఏర్పాటు చేసిన వక్ఫ్ సవరణ చట్టం రద్దు కోసం వక్ఫ్ బోర్డ్ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఇక్బాల్ మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తులను నాశనం చేయడానికే బిల్లు తెచ్చారు.ముస్లిమేతరుడిని సభ్యుడిగా ఎలా చేర్చుతారు.వక్ఫ్ అంటేనే మా దృష్టిలో ఓ ప్రార్ధనా స్థలం వక్ఫ్ బిల్లుకు చంద్రబాబు, నితీష్ మద్దతిచ్చారు.ముస్లింలకు వ్యతిరేకంగా మోదీ సర్కార్ పనిచేస్తోంది ఆర్టికల్ 26కు విఘాతం కలుగుతోంది. వక్ఫ్‌పై బీజేపీ చెప్పేవన్నీ అబద్ధాలే వక్ఫ్ బిల్లుతో ముస్లింలకు తీవ్ర నష్టం జరుగుతుంది.వక్ఫ్ బిల్లుపై మోదీ మరోసారి ఆలోచించాలి అని అన్నారు.ఈ సమావేశం లో డోలి సత్యనారాయణ, పిల్లి సుధాకర్, గుగ్గిళ్ల పేరయ్య, గుగులోతు భీమా నాయక్, కామ



సంజీవరావు, బొడ్డుపల్లి ఉపేందర్, మైస శ్రీనివాస్, మందుల రఘు, మల్లారెడ్డి,టీచర్ చెంచు శ్రీశైలం, లింగయ్య నాయక్,పెరుగు కుమార్,రమేష్,మామిడాల సత్యనారాయణ,స్టూడెంట్ లీడర్ సాయికుమార్, మరియు కమిటీ సభ్యులు మహమ్మద్ ఫరీద్, మహమ్మద్ ఖలీల్, మొహమ్మద్ వాహేద్, ముఫ్తి అలంగిర్,ఇబ్రహీం, షేక్ మహబూబ్ పాషా, అలీ, మొహమ్మద్ ఆసీఫ్, బిన్ మహమ్మద్ ఖలీల్, మహమ్మద్



అక్బర్, యూసుఫ్ మేస్త్రి, మొహమ్మద్ నయీమ్, మహమ్మద్ ఇస్మాయిల్, మొహమ్మద్ జాకీర్ బాషా, మొహమ్మద్ ఫజల్ అల్తాఫ్,హుసేన్, రియాజ్ నజీర్ అక్రమ్ మహమ్మద్ సాబీర్ నాసర్ మొహమ్మద్ ఖలీల్ ముక్తార్ కలీమ్ జహీర్ సయీద్ జావిద్ తదితరులు పాల్గొన్నారుపలువురు మేధావులు విద్యావంతులు కుల సంఘాల ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలపడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు బానోత్ రాజేష్ నాయక్

**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 13,(తరంగాలు):** జఫర్గడ్ గ్రామ మాజీ సర్పంచ్ కుల్ల మోహన్ రావు కుమారుడు కుల్ల కార్తీక్ వనజ వివాహం దుగ్గొండి మండలం గిర్నీబావి ఫంక్షన్ హాల్లో జరగగా బానోత్ రాజేష్ నాయక్ విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జాఫర్ గడ్ మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు తాటికాయల రాజేందర్ కడియం యువసేన వ్యవస్థాపకులు ఎల్మకంటి నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటికాయల శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా శ్రీరామనవమిని నిర్వహించిన ఎమ్మెల్యేకు ఆత్మీయ సన్మానం

### శంతన్ రామరాజు...కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు.



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 13 తరంగాలు:** అంగరంగ వైభవంగా శ్రీరామనవమిని నిర్వహించిన ఎమ్మెల్యే డా. బి. మురళీ నాయక్ కు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ మానుకోట చరిత్రలో ఎన్నడూలేని విధంగా శ్రీరామనవమిని నిర్వహించిన ఘనత ఎమ్మెల్యేకు దక్కుతుందన్నాడు. సేవాలాల్ జయంతి, బొడ్రాయి మూడో వార్షికోత్సవంతో పాటు ఎన్నో అధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా ఎమ్మెల్యే మురళీ నాయక్ తన భక్తిప్రవత్తులను చాటుతూ మన సంస్కృతీ సంప్రదాయాలను కొనసాగిస్తున్నాడని కొనియాడారు. విశ్వావసు నామ సంవత్సరంలో పండితులు, ఆద్యాత్మికవేత్తలతో పాటు పెద్దలను, యువతను మమేకం చేస్తూ నిర్వహించిన సీతారాముల కల్యాణం, ఊరేగింపు ప్రతిఒక్కరిలో భక్తిపారవశ్యాన్ని నింపిందన్నాడు. ఏదేమైనా ఇలాంటి గొప్పగొప్ప ఆధ్యాత్మిక వేడుకల్లో మమ్మల్ని భాగస్వాములను చెయ్యడం సంతృప్తినిచ్చిందని అన్నాడు. ఇకముందు కూడా ఎలాంటి కార్యక్రమం జరిగినా ఎమ్మెల్యే సారధ్యంలో మేమంతా కలసికట్టుగా పనిచేస్తామని అన్నాడు. అనంతరం శ్రీరామనవమి ఉత్సవ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే మురళీ నాయక్ పేరుపేరునా అభినందించారు.ఇంకా ఈకార్యక్రమంలో ఓం నారాయణ లోయ, గుర్నాద రావు, పద్మం ప్రవీణ్, నాళ్ళ నర్సింహారావు, ఎడ్ల రమేష్, చలమల్ల నారాయణ, శిరిపురం వీరన్న, గోనె శ్యామ్, సురేష్ నాయుడు, గిరిధర్ గుప్తా, సల్వాది దిలీప్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ పనులు చేస్తుండగా కాంట్రాక్టు కార్మికునికి తీవ్ర గాయాలు



**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 13, (తరంగాలు):** మండల కేంద్రం లోని విద్యుత్ సబ్ స్టేషన్ లో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్న తాటికాయల భాస్కర్కు ఆదివారం రోజున మండల కేంద్రంలోని నల్లబండ వద్ద విద్యుత్ లైన్ మరమ్మతు పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై విద్యుత్ స్తంభం మీది నుండి కింద పడడంతో తీవ్ర గాయాలు అయినాయి. వెంటనే అక్కడే ఉన్న మిగతా విద్యుత్ సిబ్బంది తాటికాయల భాస్కర్ ను జఫర్గడ్ లో ప్రధమ చికిత్స చేయించి హనుమకొండలోని గార్డియన్ హాస్పిటల్ కి తరలించారు. ప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉంది.

# మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా



**కల్వకుర్తి.ఏప్రిల్13 తరంగాలు ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహబూబ్ నగర్ చౌరస్తాలో కేక్ కట్ చేయడం జరిగింది. కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు గర్భిణీ స్త్రీలకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా కల్వకుర్తి పట్టణంలోని ప్రతి వార్డులో అభివృద్ధి పనులు చేస్తున్న గొప్ప వ్యక్తి కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకుల. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య ఆయన పుట్టినరోజు ఘనంగా చేయడం జరిగిందని వారు అన్నారు.


# జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ జోరుగా సాగిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర....

### అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ పార్టీ ఎంతకైనా తెగిస్తుంది- ఎమ్మెల్యే నాయిని




**హన్మకొండ ప్రతినిధి/ తరంగాలు** రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ,విగౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తున్నారు.జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ జోరుగా సాగిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర....అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ పార్టీ ఎంతకైనా తెగిస్తుందని ఎమ్మెల్యే నాయిని అన్నారు.రాజ్యాంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాలంటూ హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రోజున వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 31 వ డివిజన్ శాయంపేటలో గాంధీ బొమ్మ నుండి జై బాపు,జై భీం,జై సంవిదాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించడం జరిగింది.రాజ్యంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహూల్ గాంధీ,జాతీయ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే,రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గ లో జై బాపు జై భీం జై సంవిదాన్ పాదయాత్ర నిర్వహించడం జరుగుతుంది. బిజేపి అంబేద్కర్ను అవమానిస్తూ,రాజ్యాంగాన్ని కించపరిచేలా బీజేపీ-ఆర్ఎస్ఎస్లు ఏవిధంగా వ్యవహరిస్తున్నాయో ప్రజలకు తెలియజేస్తామన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు.అమిత్ షా, అంబెద్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజేపి రాజ్యాంగాన్ని అవమానిస్తూ రాజ్యంగా స్పూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలనా సాగిస్తుంది.నేడు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదని, ప్రధానికి పేద ప్రజలకంటే బడా బాబులే ముఖ్యం అని అన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని,అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.జై బాపు,జై భీమ్,జై సంవీదాన్ నినాదంతో ఉద్యమిద్దామని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు,మాజీ కార్పొరేటర్లు వేల్పుల మోహన్ రావు,డివిజన్ అధ్యక్షుడు అన్నేశ్వరపు సురేందర్,ముప్పు వేణు,వెల్దండి రమేష్,కనుకుంట్ల కృష్ణ,వేల్పుల మల్లయ్య,ప్రేమ చందర్,అన్నేశ్వరపు రమణి,మాధవి తాళ్ళపల్లి రాజు,గండ్రాతి యాదగిరి,గన్నారపు ప్రసాద్,పిండి రమేష్ యాదవ్,అభి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ రైతులు ప్రజలు వర్షాల ప్రభావం వల్ల అప్రమత్తంగా ఉండాలి



**చెన్నారావుపేట ఏప్రిల్ 13 (తరంగాలు)** చెన్నారావుపేటనర్సంపేటశాసనసభ్యులుదొంతిమాధవరెడ్డిమాట్లాడుతూ వచ్చే 50 రోజులపాటు అకాల వర్షాలు పడే సూచనలు ఉన్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కేంద్రాల నిర్వహకులుసంబంధితఅధికారులు.రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి ధాన్యం రాశుల వద్ద టార్పాలిన్లనుఅందుబాటులోఉంచాలి.కాంటాలను.వేగవంతంచేసిలోడింగ్రవాణాత్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలి. గ్రామీణ ప్రాంతాల్లో రైతు కల్లాల్లో చేన్ల వద్ద ఆరేసిన పంటలకు గాలి దుమ్ము వర్షపాతం నుంచికాపాడుకు నేందుకు పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలి.ఉరుములు మెరుపుల సమయంలోరైతులెవ్వరుచెట్లకిందఉండకుండా. పక్కాభవనాలు (లేదా) ఇంటి వద్దనే ఉండేలా చూసుకోవాలి.అకాల వర్షాల నేపథ్యంలో వాతావరణం చల్లగా ఉండటంతో విషపు సర్పాలు కీటకాలు సంచరించే అవకాశం ఉంది. వ్యవసాయ క్షేత్రాల వద్దకు వెళ్లే రైతులు వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలి.రాత్రులు వ్యవసాయ క్షేత్రం వద్ద అప్రమత్తంగా ఉండటం ప్రధానం.అదేవిధంగా ప్రజలు కూడా అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. పిడుగులు పడే సూచనలను ఉండటంవల్ల మైదాన ప్రాంతాల్లో చెట్ల కింద ఉండరాదు. పిల్లలను బయటికి పంపకుండాజాగ్రత్తలుతీసుకోవాలి.

# చత్రపతి శివాజీ విగ్రహాం ఆవిష్కరణ

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 13(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఆదివారం రోజు రాత్రి చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు యాస లక్ష్మారెడ్డి, గజరాజు కాశీనాథ్, జిల్లాల శేఖర్ రెడ్డి, కొడిత్యాల నరేందర్ గుప్తా,కోరే మల్లేశం,మజ్జిగ నరేష్,తడిసిన మల్లారెడ్డి, పాశం వినోద, మరియు శివాజీ యువజన సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లి కలం ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రొట్టె సురేష్



**నల్లబెల్లి / ఏప్రిల్ 13 తరంగాలు:** నల్లబెల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాండల కేంద్రంలో సీనియర్ జర్నలిస్ట్ కాసార్ల నరసింహ రెడ్డి సలహాలతో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా రొట్టె సురేష్ (జన నిర్ణయం ), ప్రధాన కార్యదర్శిగా వల్లే రమేష్ (తరంగాలు) గౌరవ సలహాదారులుగా సట్ల రామ కృష్ణ , ఉపాధ్యక్షులుగా సుధాకర్ (జనం) కోశాధికారి గా కడియాల విజయ్ కుమార్ ను ఎన్నుకోవడం జరిగింది

## నిత్యవసర సరుకులు అందించిన అమ్మ చారిటబుల్ ట్రస్ట్.



**జగిత్యాల ఏప్రిల్ 13(తరంగాలు)**
ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామానికి చెందిన మెండె చిన్న ముత్తన్న (32) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ వారం రోజులుగా మంచానికే పరిమితమై చివరికి నిస్సహాయక స్థితిలో ఈనెల 6న తుది శ్వాస విడిచాడు ఇతనికి భార్య లక్ష్మి (28), ముగ్గురు పిల్లలు ఉన్నారు. పిల్లలు కూతురు (9), ఇద్దరు కొడుకులు (కవలలు) 4 సంవత్సరాలు. మూడు పదుల వయస్సు లోనే భర్త ఆకస్మిక మృతితో భార్య, పిల్లలు అనాధలుగా మారారు. భార్య లక్ష్మీ ప్రస్తుతం అనారోగ్యం తో బాధపడుతుంది. ప్రస్తుతం భార్య, పిల్లలు ఆపాన్నాహాస్తాం కోసం ఎదురుచూస్తున్నారు. విషయం తెలిసిన మెట్ పల్లి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహక అధ్యక్షుడు పూల శ్రీనివాస్ మరియు ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ చేతులమీదుగా నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. జగ్గాసాగర్ గ్రామానికి చెందిన ఇల్లందుల శ్రీధర్ శ్రీలత కుమారిని జన్మదినం సందర్భంగా వర్ష కొండ గ్రామనికి చెందిన నిరుపేద కుటుంబానికి ఎస్సై అనిల్ చేతుల మీదుగా ఈ నిత్యవసర సరుకులు అందించరు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. పిల్లలు చదువుల కోసం దాతలు ముందుకు రావాలని సేవకు మార్గం చూపించే దాతలు ఈ కుటుంబానికి ఆధారంగా నిలవాలని అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆకాంక్షించింది

## మహాలక్ష్మి రైస్ మిల్లులో అగ్నిప్రమాదం



**జగిత్యాల, ఏప్రిల్ 13(తరంగాలు)**
మెట్‌పల్లి మండలం కొండ్రికర్ల గ్రామ శివారులో ఉన్న మహాలక్ష్మి ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో శనివారం రాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. భారీగా పొగలు కమ్మడంతో ప్రాంత ప్రజలు భయాందోళనకు లోనయ్యారు. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ డెలిగేట్ సుజీత్ రావు ఆదివారం రైస్ మిల్‌ను సందర్శించి మిల్ యజమాని గంగారెడ్డిని కలిసి ప్రమాద పరిస్థితులను, కారణాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లులో జరిగిన నష్టం వివరాలను పరిశీలించి బాధితులకు అండగా ఉంటామని తెలిపారు. ఆయన వెంట మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మెట్‌పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా, కాంగ్రెస్ రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ, టీపీసీసీ సోషల్ మీడియా కో కన్వీనర్ కట్ట మనోజ్, వెంకట గిరి, కల్లెడ గంగాధర్, యండి జాఫర్, బైండ్ల శ్రీకాంత్, కోరే రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## బి ఆర్ ఎస్ రజతోత్సవ సభకు పోలీసులు గ్రీన్ సిగ్నల్..!!




**వరంగల్ జిల్లా:- ఏప్రిల్ 13(తరంగాలు)**
బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఎట్టకేలకు పోలీసుల అనుమతి లభించింది. ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న రజతోత్సవ సభకు శనివారం సాయంత్రం వరంగల్ జిల్లా పోలీసులు అనుమతి ఇచ్చారు.వరంగల్ సీపీ ఆదేశాల మేరకు కాజీపేట రూరల్ ఏసీపీ ఉత్తర్వులు జారీ చేశారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, వినయ్ భాస్కర్, ఒడితల సతీశ్ కుమార్‌లు పోలీసుల నుంచి అనుమతి పత్రాలను అందుకున్నారు.గతంలో బీఆర్ఎస్ పార్టీ సభలకు కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతులు నిరాకరించడంతో, కోర్టుల ద్వారా అనుమతులు పొందడం జరిగింది. ఆ అనుభవం దృష్ట్యా, రజతోత్సవ సభ అనుమతుల కోసం బీఆర్ఎస్ పార్టీ హైకోర్టును ఆశ్రయించింది.నిన్న సాయంత్రం పోలీసులు అనుమతులు ఇచ్చిన నేపథ్యంలో, హైకోర్టులో వేసిన కేసును బీఆర్ఎస్ పార్టీ ఉపసంహరించుకోనుంది..!!

# పద్మశ్రీ వనజీవి రామయ్య జీవితం స్ఫూర్తిదాయకం





**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్,సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి**

**ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 13(తరంగాలు) ఖమ్మం :**
వనజీవి రామయ్య జీవితం స్ఫూర్తిదాయకమని రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్,సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.ఆదివారం మంత్రి,ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి ఖమ్మం రూరల్ మండలం రెడ్డిగూడెం లో దివంగత పద్మశ్రీ వనజీవి(దరిపల్లి) రామయ్య పార్థివ దేహానికి నివాళు లర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,వనజీవి రామయ్య మృతి చాలా దురదృష్టకరం,బాధాకరమని అన్నారు.పద్మశ్రీ గ్రహీత వనజీవి రామయ్య మనకు కలిపించనంతగా దూరమయ్యారని,వారు చేసిన పనులు కలకాలం గుర్తుండిపోతాయని అన్నారు. ప్రభుత్వ పక్షాన,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్షాన,స్థానిక శాసనసభ్యునిగా తన పక్షాన వనజీవి రామయ్య ఆత్మ శాంతించాలని,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.మనిషి జీవించినంత కాలం చేసిన మంచి పనులే వారిని చిరస్మరణీయులని చేస్తాయని మంత్రి తెలిపారు. వనజీవి రామయ్య చేపట్టిన కార్యక్రమాలు యావత్తు దేశ ప్రజలు గౌరవించే విధంగా చేశాయన్నారు. వనజీవి రామయ్య చెట్లను పెంచే కార్యక్రమాన్ని జీవిత కాలమంతా చేశారని,ఎన్ని ఇబ్బందులు వచ్చిన,ఎన్ని కష్టాలు ఎదురైనా,ఆర్థికంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్న,వాటన్నిటినీ అధిగమించి,కోటి మొక్కలకు పైగా నాటారని అన్నారు.వేలాది కోట్ల విత్తనాలను, వందలాది ఎకరాల్లో జీవం పోశారన్నారు.పచ్చదనాన్ని పెంచడానికి, ఆర్థిక పరిస్థితులు సహకరించకపోయిన, ఒక పూట తిన్నా,తినకపోయిన మొక్కలు పెంచాలని, మొక్కలతో వచ్చే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తూ,వారి గ్రామంలోనే కాకుండా చుట్టుపక్కల అటవీ భూములు, ప్రభుత్వ భూములు,ఎక్కడైతే మొక్కను నాటోచ్చో,ఆ ప్రాంతాల్లో మొక్కలు నాటి,ప్రాంతాన్ని అద్భుతంగా పచ్చదనం చేశారని,పద్మశ్రీ అవార్డు అందుకున్నారని మంత్రి తెలిపారు.వనజీవి రామయ్యకు చిరకాల కోరికలు ఉన్నాయని కుటుంబ సభ్యులు తెలిపారని,వాటన్నిటినీ సాధ్యాసాధ్యాలు పరిశీలించి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి, వాటన్నిటిని నెరవేర్చడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్,రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు,అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్,రూరల్ తహసిల్దార్ రాం ప్రసాద్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వివాహేతర సంబంధంతో భర్తను హత్య చేసేందుకు కుట్ర






**-హత్య చేయించేందుకు 20 లక్షల సుపారీ,అడ్వాన్స్ గా 5 లక్షలు**
**-5 గురు నిందుతులు అరెస్ట్,రిమాండ్ కు తరలింపు**
**-ఆయుధాలు,90 వేల నగదు,5 మొబైల్ ఫోన్లు,క్రీటా కార్ టిఎస్ 04 ఇ హెచ్ 5679 కారు స్వాధీనం**
**-ఖమ్మం అర్బన్ సీఐ భాను ప్రకాష్**



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 13(తరంగాలు)**
ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం సువర్ణపూరం గ్రామానికి చెందన తొట దర్మ అనే వ్యక్తి భార్యతో అదే గ్రామానికి చెందిన కొండూరి రామంజనేయులు అలియాస్ రాము అనే వ్యక్తి కి మధ్య వివాహేతర సంబంధం కొనసాగుతుంది.ఈ నేపథ్యంలో భర్త దర్మకు ఈ అక్రమ సంబంధం విషయం తెలిసి భార్యాభర్తల మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి.ఎలాగైనా ప్రియురాలి భర్త అడ్డు తొలగించి అక్రమ సంబంధం కొనసాగించాలని హత్య కు ప్రణాళిక రచించిన ఏ 1 నిందుతుడు కొండూరి రామంజనేయులు ముందుగా ఖమ్మం రూరల్ మండలం బారుగూడెం గ్రామానికి చెందిన ఏ 2) దంతాల వెంకట నారాయణ అలియాస్ రాము అనే వ్యక్తి దర్మ ను హత్య చేయాలనే విషయాన్ని వివరించాడు. దాంతో వెంకట్ తన స్నేహితుడైన రౌడీ షిటర్ అయిన ఏ 3) పగడాల విజయ్ కుమార్ అలియాస్,చంటి'ని ఏ1 నిందుతుడు కు పరిచయం చేశాడు.హత్య కు 20 లక్షల రూపాయలు సుపారీ గా ఒప్పుకున్నారు. అడ్వాన్స్ గా 5 లక్షలు తీసుకొన్నారు. పథకం ప్రకారం గత నెల 12 న (మార్చి 12) శశి డాబా దంసాలపురం వద్ద తోట దర్మ ను కిడ్నాప్ చేసిన నిందుతులు పలు నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి ఏ1 నిందుతుడు కు వీడియో కాల్ ద్వారా దర్మ ను చూపించి నిర్ధారించుకున్నారు. హత్య చేస్తామని మరికొంత డబ్బు చెల్లించాలని రాము ను నిందుతులు అడిగారు.కాల్ కట్ చేసిన రాము పలుమార్లు కాల్ చేసిన స్పందించలేదు.దింతో విసుగు చెందిన నిందుతులు బంధించిన దర్మ ను బెదిరించి ఫోన్ పే ద్వారా లక్ష యాబై వేల రూపాయల నగదు,బంగారు గొలుసు తీసుకొని వదిలి పెట్టి వెళిపోయారు.బాధితుడు దర్మ తనకు ప్రాణహాని వుందని ఏప్రియల్ 11 న ఇచ్చిన ఫిర్యాదుతొ కేసు నమోదు చేసి టౌన్ ఏసీపీ రమణమూర్తి పర్యవేక్షణలో విచారణ జరిపిన ఖానాపురం హవేలీ పోలీసులు ఆదివారం నగరంలోని చెరుకూరి మామిడి తోటలో సమావేశం అయినట్లు అందిన విశ్వసనీయ సమాచారంతొ నిందుతులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.నిందుతుల నుండి 1) రెండు కత్తులు,2) ఎయిర్ గన్,3) 90 వేల నగదు,4) సెల్ ఫోన్లు,5) కారు టిఎస్ 04 ఇ హక్ 5679 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అరెస్ట్ అయిన నిందుతులు. ఏ1)కొండూరి రామాంజనేయులు,అలియాస్ రాము,34 సంవత్సరాలు,ఓనర్ కం ప్రోక్లీనర్ ఆపరేటర్,ఆర్/ఓ,సువర్ణపురం విలేజ్ ముదిగొండ మండలం, ఖమ్మం. ఏ 2)దంతాల వెంకటనారాయణ, అలియాస్ వెంకట్, 31 సంవత్సరాలు, కార్ డ్రైవర్ ఆర్/ఓ, బారుగూడెం విలేజ్ ఖమ్మం రూరల్. ఏ 3)పగడాల విజయ్ కుమార్, అలియాస్ చంటి, 30 సంవత్సరాలు,మోటార్ సైకిల్ మెకానిక్, రోడ్డు నంబర్.6అగ్రహారం న్యూ కాలనీ, ఖమ్మం. ఏ 4) వేముల కృష్ణ, 21 సంవత్సరాలు, మోటార్ సైకిల్ మెకానిక్, ఆర్/ఓ రోడ్ నంబర్.19అగ్రహారం కాలనీ ఖమ్మం. ఏ 5) బిర్రు విజయ్,23 సంవత్సరాలు,డెకరేషన్ వర్క్ ఆర్/ఓ, పువ్వాడ అజయ్ నగర్ బృందావన్ కాలనీ ఖమ్మం. వీరిని గుర్తించి రిమాండ్ కు పంపడం జరిగింది.

# ఐదేండ్ల బాలికపై హత్యాచారం..

**-ఎన్‌కౌంటర్‌లో నిందితుడు హతం**



**బెంగళూరు, ఏప్రిల్ 13: ఏప్రిల్13 తరంగాలు**

కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో దారుణం చోటుచేసుకుంది. ఐదేండ్ల బాలికను ఎత్తుకెళ్లిన ఓ కిరాతకుడు, ఆ పసిపాపై లైంగికదాడికి ప్రయత్నించటమేగాక, అత్యంత కర్కశకంగా గొంతు నులిమి చంపేశాడు. ఈ ఘటన రాష్ట్రంలో కలకలం రేపింది. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించి పోలీసులు నిందితుడ్ని గుర్తించారు.అతడిని పట్టుకునే ప్రయత్నంలో, పోలీసు కాల్పులు జరుపగా నిందితుడు హతమయ్యాడు. నిందితుడు రితేశ్ కుమార్ బీహార్‌లోని పాట్నాకు చెందినవాడిగా పోలీసులు వెల్లడించారు. హుబ్బళిలోని అశోక్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకున్నది. పోలీసులు ఉన్నతాధికారి వెల్లడించిన వివరాల ప్రకారం, పనిమనిషి 5 ఏండ్ల కూతురుపై రితేశ్‌కుమార్ లైంగికదాడికి యత్నించాడు. బాలిక అరుపులతో గొంతు నులిమి పారిపోయాడు.

# అమెరికాలో మిస్టరీ టవర్!

**ఏలియన్స్‌పై పరిశోధన కోసమే!?**



**లాస్‌వెగాస్: ఏప్రిల్13 తరంగాలు**

అమెరికాలోని నెవడాలో గల అత్యంత రహస్య ఏరియా 51 మిలిటరీ బేస్‌లో త్రికోణ ఆకారంలోని వింతైన నిర్మాణాన్ని గూగుల్ ఎర్త్‌లో ఇటీవల గుర్తించారు. పొడవైన నీడను కలిగి ఉన్న ఈ టవర్ నిర్మాణ ఉద్దేశంపై అనేక అనుమానాలు, సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా మిలటరీ బేస్‌లో ఉన్న ఈ నిర్మాణం లాస్ వెగాస్‌కు 130 కిలోమీటర్ల దూరంలో ఉంది.గూగుల్ మ్యాప్స్‌లో ఈ నిర్మాణాన్ని వీక్షించవచ్చు. రహస్య సైనిక స్థావరంలో ఉన్న ఈ నిర్మాణాన్ని గ్రహాంతర కార్యకలాపాలకు లేదా గ్రహాంతర జీవులపై పరిశోధనల కోసం నిర్మించి ఉండొచ్చని చాలా మంది అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే దీని కార్యకలాపాలను చాలా ఏండ్ల నుంచి అమెరికా రహస్యంగా ఉంచడంతో అందులో జరిగే పనులపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# శత్రు సైనికులను 'గే'లుగా మార్చే బాంబు!



**వాషింగ్టన్ ఏప్రిల్13 తరంగాలు**

శత్రు సైనికులు ఒకరిపట్ల మరొకరు ఆకర్షితులై, స్వలింగ సంపర్కులు (గే)గా మారేలా చేసే రసాయనిక బాంబును తయారు చేసేందుకు అమెరికన్ వాయు సేన గతంలో ప్రతిపాదించింది. మిలిటరీకి చెందిన రైట్ ల్యాబొరేటరీ 1994లో ఈ ప్రణాళికను రచించింది. ప్రాణాంతకం కాని ఆయుధాల అభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా ఇటువంటి ఆలోచనలు చేసింది.యాంటీ బయలాజికల్ వెపన్స్ ఆర్గనైజేషన్ సన్‌షైన్ ప్రాజెక్టు ఈ వివరాలను బయటపెట్టింది. రసాయనాలతో కూడిన ఈ బాంబు గురించి సమీక్షించాలని సైంటిఫిక్ రివ్యూ సంస్థ నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌ను 2002లో పెంటగాన్ కోరినట్లు ఈ డాక్యుమెంట్ వెల్లడించింది. ఇదే కాకుండా, ఈగలు, ఎలుకలు, ఇతర పురుగులు రెచ్చిపోయి సైనికులను కరిచేలా చేయడంబీ దుర్వాసన వచ్చే సెంటును శత్రు సైనికులపై జల్లడం వంటి ఆలోచనలపై కూడా చర్చ జరిగిందని తెలిపింది.

## పాక్‌ను వీడిన 8.61 లక్షల మంది అఫ్గాన్ శరణార్థులు

**ఇస్లామాబాద్ ఏప్రిల్13 తరంగాలు**

పాకిస్థాన్‌లోని అఫ్గానిస్థాన్ శరణార్థులను స్వదేశానికి పంపించే కార్యక్రమంలో రెండో దశ ఈ నెల 1 నుంచి ప్రారంభమైంది.ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ వెల్లడించిన సమాచారం ప్రకారం, 2023 సెప్టెంబరు 15 నుంచి 2025 ఏప్రిల్ 5 వరకు 8,61,763 మంది అఫ్గాన్ శరణార్థులు పాకిస్థాన్ నుంచి వెళ్లిపోయారు. దాదాపు 5 లక్షల మంది ఖైబర్ పఖ్తుంఖ్వాలోని రెండు మార్గాల గుండా వెళ్లిపోయారు.

# గ్రూప్-1 ఫలితాల్లో గోల్‌మాల్ వాస్తవమే

**-విచారణ కమిషన్ ఏర్పాటు చేస్తే ఆధారాలిచ్చేందుకు సిద్ధం**
**-సమాధానం చెప్పలేకే టీజీపీఎస్సీ పరువు నష్టం దావా వేసింది**
**-టీపీసీసీలా మారిపోయిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్**
**-కేసులకు భయపడేదిలేదు.. పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదు**
**-బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డి స్పష్టీకరణ**



**హైదరాబాద్ ఏప్రిల్13 తరంగాలు**

గ్రూప్-1 ఫలితాల్లో అవతవకలు జరిగింది ముమ్మాటికీ వాస్తవమేనని, రాజ్యాంగబద్ధ సంస్థ అయిన టీజీపీఎస్సీ తనపై పరువునష్టం దావా వేస్తామని నోటీసుల పేరిట బెదిరింపులకు దిగడం దారుణమని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్‌రెడ్డి ధ్వజమెత్తారు. నోటీసులకు మూడు రోజుల్లో దీటుగా సమాధానమిస్తా.. అంతేగాని ఎట్టిపరిస్థితుల్లో క్షమాపణ చెప్పేదిలేదని తేల్చిచెప్పారు. తన ఆరోపణలు తప్పని టీజీపీఎస్సీ భావిస్తే న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆధారాలు అందించి అక్రమాలు రుజువుచేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు.దేశ చరిత్రలోనే ఓ చట్టబద్ధ సంస్థ ఓ వ్యక్తి భావప్రకటన స్వేచ్ఛను కాలరాసేందుకు పూనుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. ఆదివారం తెలంగాణభవన్‌లో రాకేశ్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. తాను లెవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే టీజీపీఎస్సీ ఇజ్జత్ దావాతో భయపెట్టాలని చూస్తున్నదని మండిపడ్డారు. టీజీపీఎస్సీ తీరు చూస్తుంటే టీపీసీసీగా మారిందనే అనుమానం కలుగుతున్నదని విమర్శించారు. 'వ్యక్తుల భావ ప్రకటన స్వేచ్ఛను హరించే హక్కు సర్వీసు కమిషన్‌కు ఎక్కడిది? నేను మాట్లాడితేనే పరువుపోయిందా? అదేమైనా కోర్టా? తన మాదిరిగా ఫిర్యాదు చేసిన అభ్యర్థులపై కేసులు పెడతారా? కథనాలు రాసిన పత్రికలపై పరువు నష్టం దావా వేస్తారా?' అంటూ సూటిగా ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమిషన్‌పై ఆరోపణలు చేయలేదా..? అని నిలదీశారు. కమిషన్ తాటాకు చప్పుళ్లు, ఉడుత ఊపులకు భయపడేది లేదని, నిరుద్యోగులకు న్యాయం జరిగేదాకా బరిగీసి కొట్లాడుతామని పునరుద్ఘాటించారు.

# తప్పిపోయి.. పాక్ సరిహద్దులో తేలి

**ఏపీ వ్యక్తిని కుటుంబంతో కలిపిన బీఎస్ఎఫ్**




**జమ్మూ, ఏప్రిల్13 తరంగాలు**

మూడు నెలల క్రితం ఇంటి నుంచి తప్పిపోయి అంతర్జాతీయ సరిహద్దు వద్ద దిక్కుతోచక తిరుగుతున్న ఏపీ వ్యక్తిని సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) ఆయన కుటుంబ సభ్యులకు అప్పగించింది. తూర్పు గోదావరి జిల్లాలోని నేలటూరుకు చెందిన వెంకటరావు (50) అనే వ్యక్తి మూడు నెలల క్రితం కనిపించకుండా పోయారు. ఈ క్రమంలోనే జమ్మూలోని అక్నూర్-పాక్ సరిహద్దుల్లో సంచరిస్తుండగా, మార్చి 31న అతడిని బీఎస్ఎఫ్ సిబ్బంది అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా, అతను పూర్తి వివరాలు చెప్పలేక పోయాడు.అయితే అతడిచ్చిన కొన్ని వివరాలతో అతడు ఏపీకి చెందిన వాడని, తప్పిపోయినట్టు గుర్తించి, మిగతా శాఖల సహాయంతో అతడి స్వస్థలాన్ని కనుగొన్నారు. ఎట్టకేలకు ఈ నెల 11న వెంకటరావును అతని కుటుంబ సభ్యులకు అప్పగించారు. బీఎస్ఎఫ్‌కు ఆయన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రపంచంలోనే ఎత్తయిన వంతెన

**2,400 కోట్లతో నిర్మించిన చైనా**
**-ఫ్రాన్స్‌లోని ఈఫిల్ టవర్ కంటే 200 మీటర్ల అధిక ఎత్తు**
**-గంట ప్రయాణం నిమిషంలో పూర్తి**



**బీజింగ్, ఏప్రిల్13 తరంగాలు**

అద్భుత నిర్మాణాలతో ప్రపంచాన్ని అబ్బురపరుస్తున్న చైనా త్వరలో మరో ఇంజినీరింగ్ అద్భుతాన్ని ఆవిష్కరించనున్నది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన హువాజియాంగ్ గ్రాండ్ కాన్యన్ బ్రిడ్జిని ఈ జూన్‌లో ప్రారంభించనున్నది. గుయ్‌ఝౌలోని బీపన్ నదిపై 2,050 అడుగుల ఎత్తులో ఈ వంతెనను నిర్మించారు. రెండు మైళ్ల పొడవైన ఈ వంతెన ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లోని ఈఫిల్ టవర్ కంటే 200 మీటర్లు ఎత్తుగా ఉంటుంది. 2022లో ప్రారంభమైన ఈ వంతెన నిర్మాణం మూడేండ్లలో పూర్తయింది. అందుకు 216 మిలియన్ పౌండ్లు (దాదాపు రూ.2,427 కోట్లు) ఖర్చయింది.ఈ వంతెన నిర్మాణానికి దాదాపు 22 వేల మెట్రిక్ టన్నుల ఉక్కును వినియోగించారు. ఇది మూడు ఈఫిల్ టవర్లకు సమానం. గతంలో హువాజియాంగ్ లోయ చుట్టూ తిరిగి వచ్చేందుకు గంట సమయం పట్టేదని, ఇప్పుడు ఈ వంతెన నిర్మాణంతో ఆ ప్రయాణం నిమిషంలోనే పూర్తవుతుందని చైనా అధికారులు చెప్తున్నారు. చైనా ఇంజినీరింగ్ సామర్థ్యాలను ప్రపంచానికి చాటిచెప్పడంతో పాటు గుయ్‌ఝౌను ప్రపంచ స్థాయి పర్యాటక గమ్యస్థానంగా మార్చాలన్న లక్ష్య సాధనకు ఈ సూపర్ ప్రాజెక్టు ఊతమిస్తుందని చైనా రాజకీయవేత్త జాంగ్ షెంగ్లిన్ తెలిపారు.

# ఎస్ఎల్‌బీసీ మూతపడే ప్రమాదం

**-మంత్రుల చేతగానితనమే కారణం**
**-మంత్రుల కమీషన్ల కక్కుర్తితో రైతాంగానికి తీరని నష్టం**
**-బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో జగదీశ్‌రెడ్డి**



**నీలగిరి, ఏప్రిల్13 తరంగాలు**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇద్దరు మంత్రుల చేతకాని తనం కారణంగా ఎస్ఎల్‌బీసీని శాశ్వతంగా మూసివేసే కుట్ర జరుగుతున్నదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం కోసం ఆదివారం నల్లగొండలోని లక్ష్మీ గార్డెన్స్‌లో నల్లగొండ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పాలకులకు ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసే దమ్ములేదని విమర్శించారు. ప్రమాదం జరిగి 50 రోజులైనా అందులో చిక్కుకున్న వారిని ఇంతవరకు బయటకు తేలేకపోయారని దుయ్యబట్టారు. జిల్లాలో నీళ్లు లేక పంటలు ఎండిపోయిన రైతులకు ధైర్యం చెప్పే సోయి మంత్రులు, నాయకులకు లేదని మండిపడ్డారు.కృష్ణా జలాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని దద్దమ్మలా మారిందని విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డివి మాటలు తప్ప చేతలు లేవని ఆరోపించారు. కొనుగోళ్లు కేంద్రాలు ఏర్పాటు చేసినా కొన్ని చోట్ల ఇంకా ప్రారంభం కాలేదని అన్నారు. ఇంతటి దుర్మార్గపు ప్రభుత్వానికి రైతుల బాధలు కన్పించడం లేదని మండిపడ్డారు. జిల్లాకు చెందిన ఆ ఇద్దరు మంత్రులు చేతకాని తనం, కమీషన్ల కక్కుర్తి వల్లే రైతులపై మిల్లర్లు, దళారులు దాడులకు దిగుతున్నారని తెలిపారు. 16 నెలల కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని చెప్పారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌ను ఇంకా ఎన్ని రోజులు భరించాలి అంటూ ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్నన్ని రోజులు ధైర్యంగా ఉన్నారని, రైతుబంధుతో పెట్టుబడి, పండిన పంటకు గిట్టుబాటు ధర ఇచ్చి ఆదుకున్నామని తెలిపారు. ప్రజలు, రైతాంగాన్ని ఏకం చేసి పోరాటాలపై మళ్లించాలని సూచించారు. ఈ నెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి ప్రజలు పండుగలా తరలివచ్చేందుకు సిద్ధమవుతున్నారని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, చకిలం అనిల్‌కుమార్, కటికం సత్తయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## ఇండియా నుంచి 1.5 లక్షల కోట్ల విలువైన ఐఫోన్స్ ఎగుమతి!



మార్చి 31, 2025తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఆపిల్ ఇండియా ఐఫోన్ ఉత్పత్తిలో 60 శాతం పెరుగుదలను నమోదు చేసి, దాదాపు రూ.1.89 లక్షల కోట్ల టర్నోవర్‌ను నమోదు చేసింది. ఈ మొత్తం ఉత్పత్తిలో 2024-25లో ఆపిల్ ఇండియా నుండి రూ.1.5 లక్షల కోట్ల విలువైన ఐఫోన్‌లను ఎగుమతి చేసిందని ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. అమెరికా-చైనా మధ్య టారిఫ్ వార్ నడుతస్తున్న తరుణంలో ఇండియాలో ఐఫోన్స్ ప్రొడక్షన్‌ను ఆపిల్ మరింత వేగవంతం చేస్తుందని నిపుణులు భావిస్తున్నారు. దీని ఫలితంగా చైనా నుంచి అమెరికాకు ఐఫోన్స్ ఎగుమతులు తగ్గుతాయి. చైనాపై అమెరికా అధ్యక్షుడు భారీ సుంకాలు విధించడంతో వాటిని తప్పించుకోవడానికి ఆపిల్ ఇండియాలో ఉత్పత్తి పెంచింది. 2024-25 (ఏప్రిల్-ఫిబ్రవరి) 11 నెలల్లో భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు రూ. 1.75 లక్షల కోట్లు ( $ 21 బిలియన్లు) దాటాయని ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ తెలిపింది. ఇది 2023-24 ఇదే కాలానికి సంబంధించిన సంఖ్య కంటే 54 శాతం ఎక్కువ. ఎగుమతుల్లో దాదాపు 70 శాతం తమిళనాడుకు చెందిన ఫాక్స్‌కాన్‌తో కలిసి ఆపిల్ ఐఫోన్ సరఫరా జరిగింది. ఇది విదేశీ ఎగుమతుల్లో దాదాపు 50 శాతం వాటాను కలిగి ఉంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే ఫాక్స్‌కాన్ ఫ్యాక్టరీ నుండి ఎగుమతులు 40 శాతానికి పైగా పెరిగాయి. మరో 22 శాతం ఎగుమతులు ఐఫోన్ విక్రేత టాటా ఎలక్ట్రానిక్స్ నుండి వచ్చాయి. మరో 12 శాతం తమిళనాడులోని పెగాట్రాన్ నుండి వచ్చాయి, దీనిలో జనవరి చివరి నాటికి టాటా ఎలక్ట్రానిక్స్ 60 శాతం వాటాను కొనుగోలు చేసింది. రెండు తైవాన్ కంపెనీల కొనుగోలుతో, టాటా గ్రూప్ దేశంలో ఐఫోన్‌ల ప్రధాన ఉత్పత్తిదారుగా ఉద్భవించింది. ఇండియా నుండి మొత్తం స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో దక్షిణ కొరియా టెక్ దిగ్గజం శామ్‌సంగ్ 20 శాతం వాటాను కలిగి ఉంది. 2024-25లో స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 20 బిలియన్ డాలర్లు (రూ. 1.68 లక్షల కోట్లు) చేరుకుంటాయని వైష్ణవ్ ముందుగానే అంచనా వేశారు.

## బంగారం ధర రూ.1 లక్ష అవుతుందా?

-55 వేలకు దిగి వస్తుందా?
-నిపుణులు ఏంటున్నారు?

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధం వంటి అంశాల కారణంగా ప్రపంచ ఆర్థిక వాతావరణంలో అనిశ్చితి నెలకొంది. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు బంగారంలో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించాయి. దీని వల్ల గత సంవత్సరం బంగారం ధర పెరిగింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత అన్ని దేశాలకు పరస్పర పన్నుల విధానాన్ని ప్రవేశపెట్టారు. దీని వల్ల అన్ని దేశాల స్టాక్ మార్కెట్లు భారీగా పతనమయ్యాయి. ఈ ఆకస్మిక క్షీణత మరోసారి పెట్టుబడిదారుల దృష్టిని బంగారం వైపు మళ్లించింది. దీని కారణంగా బంగారం ధర మళ్లీ పెరిగి, ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంది. నిన్న చెన్నైలో బంగారం ధర గ్రాముకు రూ.8,770 చేరుకుంది. ఈ పరిస్థితిలో బంగారం ధర లక్ష రూపాయలు దాటవచ్చని కొంతమంది ఆర్థికవేత్తలు



చెబుతుండగా, మరి కొంత మంది బంగారం ధర 30% తగ్గుతుందని చెబుతున్నారు. సెంట్రల్ బ్యాంకులు బంగారం కొనుగోళ్లు బలంగా ఉండటం, భౌగోళిక రాజకీయ, ఆర్థిక అనిశ్చితి కారణంగా బంగారం ధరలు పెరుగుతున్నాయని స్ప్రాట్ అసెట్ మేనేజ్‌మెంట్ సీనియర్ పోర్ట్‌ఫోలియో మేనేజర్ ర్యాన్ మెక్‌ఇంటైర్ అన్నారు. యునైటెడ్ స్టేట్స్‌లోని కేంద్ర బ్యాంకుల నుండి వడ్డీ రేటు తగ్గింపులు ఆశిస్తున్నప్పటికీ బంగారం ధర రూ. 2025 చివరి నాటికి తులం బంగారం ధర లక్షకు చేరుకునే అవకాశం ఎక్కువగా ఉందని గామా జ్యువెలరీ మేనేజింగ్ డైరెక్టర్ కాలిన్ షా అన్నారు. ఆర్థిక అస్థిరత ఉన్న సమయాల్లో బంగారం డిమాండ్, ద్రవ్యతకు దారితీస్తుందని కూడా ఆయన అన్నారు. రోజులలో బంగారం ధర లక్ష రూపాయలకు మించి పెరిగే అవకాశం ఉందని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ డైరెక్టర్ కిషోర్ నార్నే అంచనా వేశారు. ఇక మార్నింగ్‌స్టార్‌కు చెందిన జాన్ మిల్స్ బంగారం ధరలు గ్రాముకు రూ.40,000 వరకు తగ్గవచ్చని అంచనా వేశారు. ఇది ప్రస్తుత ధర కంటే 38-40% తగ్గుదలను సూచిస్తుంది. అయితే, ప్రస్తుత మార్కెట్లో, అధిక సరఫరా, తక్కువ డిమాండ్ ఉంటే, బంగారం ధర తగ్గవచ్చని ఆర్థికవేత్తలు సూచించారు. ప్రస్తుతం తులం బంగారం ధర రూ.95,670 వద్ద కొనసాగుతోంది.

## భారత్ కోసం ఎలక్ట్రిక్ కారు

తయారీపై నిస్సాన్ కసరత్తు..
2027 నాటికి మార్కెట్లోకి

న్యూఢిల్లీ

జపాన్‌కు చెందిన ఆటోమొబైల్ దిగ్గజం నిస్సాన్ భారత మార్కెట్ కోసం అందుబాటు ధరల్లో విద్యుత్ కారు (ఈవీ) తయారీపై కసరత్తు చేస్తోంది. ఈ కారును 2026-27 ఆర్థిక సంవత్సరం చివరి కల్లా మార్కెట్లో విడుదల చేయాలని భావిస్తోంది. అలాగే ఏడు సీట్ల మల్టీ పర్పస్ వెహికల్ (ఎంపీవీ)ని ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో మార్కెట్లోకి తీసుకురావటంతో ఐదు సీట్ల ఎస్‌యూవీని వచ్చే ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు నిస్సాన్ మోటార్ ఇండియా



ఎండీ సౌరభ్ వత్స వెల్లడించారు. భారత్‌లో వ్యాపార విస్తరణపై ప్రణాళికలు ప్రకటించిన నిస్సాన్.. కొత్త వాహనాలు మార్కెట్లోకి విడుదల చేయనున్నట్లు గతంలోనే ప్రకటించింది. ప్రస్తుతం కంపెనీ రెండు కాంపాక్ట్ ఎస్‌యూవీలు సరికొత్త మాగ్నైట్, ఎక్స్-ట్రయల్ విక్రయిస్తోంది. కాగా కొత్తగా విడుదల చేసే కార్లు రెండూ పూర్తిగా జపాన్ డీఎన్ఏ కలిగి ఉండడంతో పాటు బలమైన నిస్సాన్ టెక్నాలజీలు కలిగి ఉంటాయని సౌరభ్ పేర్కొన్నారు. భారత మార్కెట్లో ప్రవేశపెట్టాలనుకుంటున్న ఏడు సీట్ల కాంపాక్ట్ ఎస్‌యూవీ విడుదల తేదీని తదుపరి ప్రకటిస్తామని ఆయన చెప్పారు. ఈ ఏడాది దేశీయ అమ్మకాలు మూడు రెట్లు పెంచడంతో పాటు లక్ష ఎగుమతుల లక్ష్యం పెట్టుకున్నట్లు నిస్సాన్ ఇప్పటికే ప్రకటించింది.

# స్పోర్ట్స్

## బెంగళూరు ధనాధన్.. మెరిసిన సాల్ట్, కోహ్లీ ‘

జైపూర్

‘రాయల్స్’ పోరులో బెంగళూరుదే పైచేయి అయింది. రాజస్థాన్ రాయల్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) మధ్య ఆదివారం జైపూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు 9 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించి తిరిగి గెలుపు బాట పట్టింది. ఓపెనర్లు ఫిల్ సాల్ట్ (33 బంతుల్లో 65, 5 ఫోర్లు, 6 సిక్సర్లు) మెరుపులకు తోడు విరాట్ కోహ్లీ (45 బంతుల్లో 62 నాటౌట్, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) స్ఫూర్తిదాయక ఇన్నింగ్స్‌తో 176 పరుగుల ఛేదనను ఆ జట్టు 17.3 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి ఛేదించింది. అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్.. యశస్వి జైస్వాల్ (47 బంతుల్లో 75, 10 ఫోర్లు, 2 సిక్సర్లు), ధ్రువ్ జురెల్ (35) రాణించడంతో నిర్ణీత ఓవర్లలో 173/4 స్కోరు చేసింది. సాల్ట్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. ఈ సీజన్‌లో ఆడిన ఆరు మ్యాచ్‌లలో బెంగళూరుకు ఇది నాలుగో విజయం. కాగా ఈ 4 ప్రత్యర్థుల గడ్డపై సాధించినవే కావడం విశేషం.

ఛే‘దంచేశారు’

ఈ మ్యాచ్‌లో గ్రీన్ జెర్సీలతో బరిలోకి దిగిన బెంగళూరు.. లక్ష్యాన్ని ఛేదించడానికి పెద్దగా కష్టపడలేదు. విధ్వంసకర ఓపెనర్ సాల్ట్.. ఎప్పటిలాగే ఆరంభం నుంచే దంచుడు మంత్రాన్ని జపించగా కోహ్లీ ఆరంభంలో అతడికి అండగా నిలిచి తర్వాత గెలుపు



బాధ్యతలను తన భుజాన వేసుకున్నాడు. జోఫ్రా ఆర్చర్ తొలి ఓవర్లోనే 4, 6తో ఛేదనను ప్రారంభించిన సాల్ట్.. అతడి మరుసటి ఓవర్లోనూ అదే సీన్‌ను రిపీట్ చేశాడు. ఆ తర్వాత తీక్షణ, సందీప్ బౌలింగ్‌లోనూ ఇదే కథ పునరావృతమవడంతో బెంగళూరు పవర్ ప్లేలో వికెట్ నష్టపోకుండా 65 పరుగులు చేసింది. హసరంగ ఓవర్లో బౌండరీతో 28 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించిన సాల్ట్ కార్తికేయ 9వ ఓవర్లో భారీ షాట్ ఆడబోయి జైస్వాల్‌కు చిక్కడంతో 94 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. సాల్ట్ నిష్క్రమించినా బెంగళూరు ఇబ్బందిపడలేదు. అప్పటికే లక్ష్యంలో సగం దంచేసిన ఆర్‌సీబీ.. అదే దూకుడును కొనసాగించింది. పడిక్కల్ (40 నాటౌట్)తో జతకలిసిన కోహ్లీ.. హసరంగ బౌలింగ్‌లో లాంగాన్ మీదుగా సిక్సర్ బాది ఈ సీజన్‌లో మూడో హాఫ్ సెంచరీని నమోదుచేశాడు. టీ20లలో అతడికి ఇది వందో అర్ధ శతకం. పడిక్కల్ సైతం ధాటిగా ఆడి లాంఛనాన్ని పూర్తిచేశాడు.

### రాయల్స్ కట్టడి

బెంగళూరు బ్యాటర్లు అలవోకగా దంచేసిన జైపూర్ పిచ్‌పై రాజస్థాన్ మాత్రం ధాటిగా ఆడలేకపోయింది. బౌలర్లు ఆరంభం నుంచే కట్టడి చేయడంతో సొంత వేదికపై రాజస్థాన్ తడబడింది. మొదట్నుంచే బౌలర్లపై విరుచుకుపడే జైస్వాల్, కెప్టెన్ శాంసన్ (15) క్రీజులో ఉన్నా పవర్ ప్లేలో ఆ జట్టు చేసిన స్కోరు 45 పరుగులే. అందులోనూ శాంసన్.. 16 బంతుల్లో చేసింది 13 పరుగులే. ఏడో ఓవర్లో బౌలింగ్ మార్పుగా వచ్చిన కృనాల్.. శాంసన్‌ను బోల్తా కొట్టించడంతో ఆ జట్టు తొలి వికెట్ కోల్పోయింది. అయితే పరాగ్ (30) రాకతో స్కోరు వేగం పుంజుకుంది. కృనాల్, సుయాశ్ బౌలింగ్‌లో మంచి షాట్లు ఆడిన పరాగ్.. దయాల్ 14వ ఓవర్లో కోహ్లీకి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. 39 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తిచేసిన జైస్వాల్.. హాజిల్‌వుడ్ 16వ ఓవర్లో 6, 4తో గేర్ మార్చినట్టే అనిపించినా అదే ఓవర్ ఆఖరి బంతికి వికెట్ల ముందు దొరికిపోయాడు. ఆఖర్లో జురెల్ వేగంగా ఆడినా హెట్‌మెయర్ బ్యాట్ ఝుళిపించకపోవడంతో రాజస్థాన్ మోస్తరు స్కోరుకే పరిమితమైంది.

## ఉత్కంఠ పోరులో ముంబై సూపర్ విక్టరీ

### ఢిల్లీకి షాక్.. రాణించిన తిలక్ వర్మ

ఢిల్లీ



ఐపీఎల్-18లో ఓటమన్నదే లేకుండా సాగుతున్న ఢిల్లీ క్యాపిటల్స్‌కు సీజన్‌లో తొలి షాక్. ఆదివారం ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్‌తో ఆద్యంతం ఉత్కంఠగా సాగిన హైస్కోరింగ్ థ్రిల్లర్‌లో ఆ జట్టు 12 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ముంబై.. నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది. తిలక్ వర్మ (33 బంతుల్లో 59, 6 ఫోర్లు, 3 సిక్సర్లు), రికెల్టన్ (41), సూర్యకుమార్ యాదవ్ (40) రాణించారు. ఛేదనలో ఢిల్లీ లక్ష్యానికి దగ్గరిదాకా వచ్చినా.. 19 ఓవర్లలో 195 పరుగుల వద్దే ఆగిపోయింది. కరుణ్ నాయర్ (40 బంతుల్లో 89, 12 ఫోర్లు, 5 సిక్సర్లు), పొరెల్ (25 బంతుల్లో 33) పోరాడినా ఆఖర్లో ముంబై బౌలర్లు రాణించడంతో క్యాపిటల్స్‌కు తొలి ఓటమి తప్పలేదు.

**వారెవ్వా కరుణ్**

భారీ ఛేదనలో తొలి బంతికే మెక్‌గర్క్ డకౌట్‌గా వెనుదిరిగినా ముకేశ్ కుమార్ స్థానంలో ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన నాయర్.. బౌల్ట్ రెండో ఓవర్లో 3 బౌండరీలు బాది తన ఉద్దేశాన్ని ఘనంగా చాటాడు. బుమ్రా సైతం కరుణ్ బాదుడుకు బాధితుడిగా మిగిలాడు. బుమ్రా బౌలింగ్‌లో అతడు 4, 4, 6, 4, 6 బాది 22 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు. ఏడేండ్ల తర్వాత ఐపీఎల్‌లో అతడికిదే తొలి అర్ధశతకం. అతడిని ఔట్ చేసేందుకు హార్దిక్ పదే పదే బౌలర్లను మార్చినా బంతిని అందుకున్న ప్రతి ఒక్కరూ కరుణ్ బాధితులుగానే మిగిలారు. అయితే శతకానికి సమీపిస్తున్న తరుణంలో శాంట్నర్ 12వ ఓవర్లో అతడు క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. ఇక్కడే మ్యాచ్ ముంబై వైపు మలుపు తిరిగింది. రోహిత్ స్థానంలో ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన కర్ణ్ శర్మ.. పొరెల్, స్టబ్స్ (1), రాహుల్ (15)ను ఔట్ చేసి ముంబైని గెలుపు రేసులోకి తెచ్చాడు. ఆ తర్వాత ముంబై బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఢిల్లీకి తొలి ఓటమి ఎదురైంది.

## పొట్టి క్రికెట్‌లో అరుదైన ఫీట్.. చరిత్ర సృష్టించిన భువీ

పొట్టి క్రికెట్‌లో సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ అరుదైన ఫీట్ సాధించాడు. అత్యధిక టీ20 మ్యాచ్‌లు ఆడిన తొలి భారత బౌలర్‌గా రికార్డు నెలకొల్పాడు. ఐపీఎల్‌తో కలిపి ఈ వెటరన్ పేసర్ 300 టీ20లు ఆడాడు. తద్వారా టీమిండియా స్టార్ పేసర్లు, ఆల్‌రౌండర్లు అందరినీ దాటేసి ఈ మైలురాయికి చేరాడీ పేస్ గన్. 18వ ఎడిషన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ఆడుతున్న భువీ.. ఆదివారం రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్ సందర్భంగా ఈ ఘనతకు చేరువయ్యాడు. హార్దిక్ పాండ్యా రెండో స్థానంలో కొనసాగుతుండగా.. పేసర్ జస్ప్రీత్ బుమ్రా 234



మ్యాచులతో మూడో స్థానంలో ఉన్నాడు. ఇప్పటివరకూ 204 మ్యాచ్‌లు ఆడిన హర్షల్ పటేల్ నాలుగో స్థానంలో నిలిచాడు. 201 మ్యాచ్‌లు ఆడిన పేసర్ సందీప్ శర్మ ఐదో ప్లేస్ దక్కించుకున్నాడు.

### దేశం తరఫున 87 టీ20లు

స్వింగ్‌తో అదరగొట్టే భువనేశ్వర్ మూడు ఫార్మాట్లలో జాతీయ జట్టుకు ఆడాడు. అయితే.. 2022లో అతడు చివరిసారిగా భారత జెర్సీ ధరించాడు. దేశం తరఫున 87 టీ20లు ఆడిన భువీ.. ఐపీఎల్‌లో కీలక పేసర్‌గా రాణిస్తున్నాడు. 2009లో ఆర్సీబీ ప్లేయర్‌గా ఐపీఎల్ అరంగేట్రం చేసిన ఈ స్పీడ్‌స్టర్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు విశేష సేవలందించాడు. పవర్ ప్లేలో వికెట్ పడగొట్టే ఇతడు.. ఇప్పటివరకూ 300 టీ20ల్లో 315 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్ స్పెషలిస్ట్ బౌలర్‌గా పేరొందిన భువనేశ్వర్‌ను 2025 మెగా వేలంలో రూ.10.75 కోట్లకు కొన్నది ఆర్సీబీ.



# నాని అభిమానులు గెట్ రెడీ..

## హిట్ 3 ట్రైలర్ లాంచ్ వెన్యూ, టైం ఫిక్స్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని ( Nani ) బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి హిట్ ఫ్రాంఛైజీ హిట్ 3 ( HIT: The 3rd Case ). శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన హిట్ ఫ్రాంఛైజీలో వస్తోంది. తాజాగా మేకర్స్ ట్రైలర్ లాంఛ్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ ట్రైలర్‌ను వైజాగ్‌లో లాంచ్ చేయనున్నట్టు ప్రకటించార .(ఏప్రిల్ 14న) సంగం థియేటర్‌లో ఉదయం 10: 30 గంటలకు ట్రైలర్‌ను లాంచ్ చేయనున్నారు. ఈవెంట్‌కు హాజరు కాలేని వారి కోసం ట్రైలర్‌ను 11:07 గంటలకు ఆన్‌లైన్‌లో కూడా విడుదల చేయనున్నారు. ఇప్పటివరకు విడుదల చేసిన రషెస్ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. ట్రైలర్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి. హిట్ 3 కోసం అర్జున్ సర్కార్ డ్యూటీలో చేరిపోయాడు.. అంటూ మేకర్స్ ఇప్పటికే నాని పాత్రపై స్నీక్ పీక్ అందిస్తూ షేర్ చేసిన గ్లింప్స్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. HIT 3 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా సినిమా థియేటర్లలోకి సందడి చేయనుంది. నాని హెూం బ్యానర్ వాల్‌పోస్టర్ సినిమా, యునానిమస్ ప్రొడక్షన్స్ పై ప్రశాంతి త్రిపురనేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే హిట్ ఆఫీసర్ అర్జున్ సర్కార్‌గా నాని సిగార్ తాగుతూ, రక్తపు చేతులతో కారు నడుపుతూ, మరోవైపు గొడ్డలితో స్టైలిష్‌గా కనిపిస్తూ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నాడు. ఈ మూవీకి మిక్కీ జె మేయర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# ఆ ఫీల్‌ని పోగొట్టడమే లక్ష్యం..

2024 ఇయర్ ఎండింగ్‌లో కిస్సిక్ సాంగ్ వచ్చేవరకు కాస్త స్థబ్దుగానే కనిపించింది శ్రీలీల కెరీర్. కానీ ఈ ఏడాది అలా లేదు. రీసెంట్ రాబిన్‌హుడ్ కాస్త డిసప్పాయింట్ చేసినా, నెక్స్ట్ లైనప్ మాత్రం చాలా ఇంట్రస్టింగ్‌గానే అనిపిస్తోంది.తెలుగులో మాస్ జాతర ప్రమోషన్లు కూడా స్టార్ట్ అవుతున్నాయి. మాస్ మహరాజ్‌తో, క్లాస్ లీల వేసే స్టెప్పుల కోసం జనాలు వెయిటింగ్. తాజాగా విడుదలైన తూ మేర లవర్ అనే సాంగ్ ప్రోమో చూస్తే శ్రీలీల పెర్ఫార్మన్స్ అదరగొట్టేసినట్టే కనిపిస్తుంది.రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో అఖిల్ చేస్తున్న లెనిన్‌లోనూ హీరోయిన్‌గా శ్రీలీల కనిపిస్తోంది. నో వార్ ఈజ్ మోర్ వయొలెంట్ దేన్ లవ్ అంటూ రీసెంట్‌గా విడుదలైన గ్లింప్స్ ని బట్టే, శ్రీలీలకు ఈ మూవీలో ఎంత ఇంపార్టెన్స్ ఉంటుందో అర్థమైపోతుంది. తమిళంలో శివకార్తికేయన్ పరాశక్తి సినిమాలో కథానాయికగా నటిస్తుంది శ్రీలీల. ఈ సినిమా నుంచి వచ్చిన టైటిల్ టీజర్ ఆకట్టుకుంది. సుధా కొంగర దర్శకత్వం వహిస్తున్న పొలిటికల్ పీరియడ్ డ్రామా చిత్రం ఇది.హిందీలో కార్తిక్ ఆర్యన్ సరసన ఓ సినిమా చేస్తుంది. దీనికి అనురాగ్ బసు దర్శకుడు. ఈ సినిమాతో బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వనుంది ఈ క్యూట్ బ్యూటీ. సో, బ్యాక్ టు బ్యాక్ ఫోర్ వెరైటీ ప్రాజెక్టులతో సిద్ధమైపోతున్నారు మిస్ శ్రీలీల.



# బుల్లి గౌనులో బెబమ్మా..

## మలేషియాలో బిజీ బిజీగా కృతిశెట్టి

కృతి శెట్టి తెలుగు, తమిళ సినిమాల్లో పని చేస్తూ బిజీగా ఉంటుంది. ఈ ముద్దుగుమ్మ 2003 సెప్టెంబరు 21న కర్ణాటకలోని మంగళూరులో జన్మించింది, ముంబైలో పెరిగింది. ఆమె తండ్రి కృష్ణ శెట్టి వ్యాపారవేత్త, తల్లి నీతి శెట్టి ఫ్యాషన్ డిజైనర్. చిన్నతనం కృతి శెట్టి ఐడియా, షాపర్స్ స్టాప్, పార్లే, లైఫ్‌బాయ్ వంటి పలు బ్రాండ్‌ల వాణిజ్య ప్రకటనల్లో నటించింది. ఇక ఈ ముద్దుగుమ్మ తన కెరీర్ ను చైల్డ్ ఆర్టిస్ట్ గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. కృతి 2019లో హిందీ చిత్రం సూపర్ 30లో చిన్న పాత్రతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది.కృతిశెట్టికి 2021లో వచ్చిన తెలుగు చిత్రం ఉప్పెనతో గుర్తింపు లభించింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా వసూలు చేసి విజయం సాధించింది. బుచ్చిబాబు సన దర్శకత్వంలో తెరకెక్కిన ఉప్పెన సినిమా భారీ విజయాన్ని అందుకుంది. అలాగే ఈ సినిమాలో కృతిశెట్టి నటనకు ప్రశంసలు అందాయి. ఆ తర్వాత ఆమె శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు వంటి చిత్రాల్లో నటించి వరుస విజయాలతో హ్యాట్రిక్ సాధించింది.అయితే, ఆ తర్వాత ది వారియర్, మాచర్ల నియోజకవర్గం, కస్టడీ, మనమే వంటి కొన్ని చిత్రాలు కమర్షియల్ గా నిరాశపరిచాయి. దీంతో తెలుగులో కృతిశెట్టికి అవకాశాలు తగ్గాయి. ప్రస్తుతం ఈ చిన్నది తమిళ సినిమాలపై దృష్టి సారించింది. మూడు తమిళ ప్రాజెక్టుల్లో నటిస్తోంది. ప్రస్తుతం ఈ చిన్నది ప్రదీప్ రంగనాథ్ సరసన ఓ సినిమాలో నటిస్తుంది. లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ అనే టైటిల్ తో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ సినిమాకు విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్ర షూటింగ్ మలేషియాలో జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో ప్రదీప్ రంగనాథ్, కృతి శెట్టి పాల్గొంటున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది.



# నేను దెయ్యాన్ని కాదు.. భయపడకండి..

పానిండియా స్థాయిలో సూపర్‌స్టార్‌డమ్‌ని ఎంజాయ్ చేస్తున్నది కన్నడ భామ రష్మిక మందన్నా. ప్రస్తుతం ఆమె చేతిలో అరడజనుకు పైగా సినిమాలున్నాయి. ఆచితూచి సినిమాలను ఎంచుకుంటూ అన్నీ భాషలనూ కవర్ చేసేస్తున్నది రష్మిక. ఆమె సినిమాల జాబితాను పరిశీలిస్తే.. వాటిలో ఆసక్తికరమైన సినిమా ఒకటుంది. ఆ సినిమానే 'థామా'. రష్మిక నటిస్తున్న తొలి హారర్ కామెడీ సినిమా ఇది. ఆదిత్య సర్పోత్దార్ దర్శకుడు. దినేష్ విజన్ హారర్ ఫ్రాంచైజీ నుంచి వస్తున్న సినిమా ఇది. ఈ సినిమాలో రష్మిక పాత్ర గురించి బాలీవుడ్ మీడియాలో ఆసక్తికరమైన కథనాలు వినిపిస్తున్నాయి.ఇందులో ఆమె పాత్ర ఏ రీతిలో ఉంటుంది? ఆహార్యం ఎలా ఉంటుంది? అనే విషయాలపై చర్చలు నడుస్తున్నాయి. రష్మిక రిస్క్ తీసుకుంటుందా? అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో తన తాజా ఇంటర్వ్యూలో 'థామా'లోని తన పాత్ర గురించి మాట్లాడింది రష్మిక. 'రీసెంట్‌గా నైట్ షూట్ సన్నివేశాల్లో నటించాను. నా కెరీర్‌లో ఈ తరహా సినిమా చేయడం ప్రథమం. ఇందులో దెయ్యాన్ని నేనేనంటూ చాలామంది విడుదలకు ముందే భయపడుతున్నారు. కథనాలు కూడా వచ్చేస్తున్నాయ్. ఇందులో నేను భయపడేదాన్నే కానీ, భయపెట్టేదాన్ని కాదు.' అంటూ అందంగా నవ్వేసింది రష్మిక.



# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న హీరోయిన్ మీనాక్షి చౌదరి

టాలీవుడ్ హీరోయిన్ మీనాక్షి చౌదరి తిరుమల శ్రీవారిని దర్శించారు. వీఐపీ బ్రేక్ దర్శనం సమయంలో వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబీకులతో వచ్చిన నటికి దేవస్థానం అధికారులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం రంగనాయక మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి.. శేషవస్త్రంతో సత్కరించి.. తీర్థ ప్రసాదాలు అందజేశారు. పలువురు భక్తులు మీనాక్షితో ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపించారు.మీనాక్షి సినిమాల విషయానికి వస్తే చివరిసారిగా 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో నటించింది. అనిల్ రావిపుడి దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీలో హీరోగా విక్టరీ వెంకటేశ్, ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి కీలక పాత్రలు పోషించారు. సినిమా బాక్సాఫీస్ వద్ద భారీగా కలెక్షన్ రాబట్టింది. ప్రస్తుతం నవిన్ పొలిశెట్టి హీరోగా తెరకెక్కుతున్న అనగనగా ఒక రాజు మూవీలోనూ హీరోయిన్‌గా నటిస్తున్నది.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com